

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 9 ఫిబ్రవరి 2026 | పేజీలు 12


# ఒత్తిళ్లతో నలిగిపోతున్న పంచాయతీ కార్యదర్శులు




తిరుపతి రూరల్ మండలంలో అధికారులకు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో నలిగిపోతున్న పంచాయతీ కార్యదర్శులు

మేము అధికారంలోకి వచ్చాం.. మేము చెప్పిందే చేయాలి..

కాదు మాకు ఇంకా పదవి ఉంది.. మా మాటే వినాలి..

## నిబంధనలకు, ఒత్తిళ్లకు మధ్య నలిగిపోతున్న గ్రామాభివృద్ధి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రగిరి నియోజకవర్గము అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంటే, తిరుపతి రూరల్ మండలంలో కొన్ని పంచాయతీలలో కొంతమంది అధికార పక్షం నాయకులు ప్రతిపక్షం నాయకులు, తమ పంచాయతీ పరిధిలో లేనిపోని విషయాలలో తలదూర్చి పంచాయతీ అభివృద్ధికి కుంటుపడేలా ఒకరకంగా అడ్డుకుంటున్నారని , తెలుస్తుంది. పంచాయతీ పరిధిలో ఏదైనా ఒక పని చేయాలన్నా, పనిచేసే బిల్లు పెట్టాలన్నా, స్థానికంగా ఉన్న అధికారపక్షం ప్రతిపక్షం నాయకులు తల దూర్చి బిల్లులు మంజూరు కాకుండా ఇబ్బంది పెట్టడంతో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అవస్థలు పడాల్సి వస్తుంది. ఇంకా పన్ను వసూలు అనేది రాజకీయ జోక్యంతో కూడుకున్న వ్యవహారం, క్షేత్రస్థాయిలో కార్యదర్శులు పన్నులు వసూలుకు వెళితే స్థానిక నాయకులు మా ఓటర్లను ఇబ్బంది పెట్టొద్దు అని అడ్డుకుంటారు, పన్ను చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే పై స్థాయి నుండి ఫోన్లతో ఒత్తిడి తెచ్చి అధికారులు చేతులు ఇట్టే కట్టేస్తారు. తిరుపతి రూరల్ మండలం పంచాయతీలలో పనిచేస్తున్న కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అటు రాజకీయ నాయకులుకు, ఇటు అధికారుల మధ్య ఒత్తిడితో ఆందోళనకు గురై మానసికంగా బాధపడుతున్నారు. తిరుపతి రూరల్ మండలంలో దాదాపుగా 34 పంచాయితీలు ఉన్నాయి ఈ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు దాదాపుగా పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్యం, ఇతర సర్టిఫికెట్లు, త్రాగునీరు కల్పించడం, హౌస్ టాక్స్ కలెక్షన్, పంచాయతీ పరిధిలోని వనరుల పరిరక్షణ,


మిగతా 5లో..




రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు

# సమయం ఆసన్నం

- రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభం
- పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ సమాయత్తం
- మార్చి 9 నాటికి తుది ఓటర్ల జాబితా సిద్ధం
- ఎన్నికల సంకేతాలతో పల్లెల్లో వేడెక్కిన రాజకీయం


5లో..




# నేడు పిజిఆర్ఎస్ రద్దు

- రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో నిర్వహించే సమీక్షకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు వర్చువల్ గా హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్


8లో..


# వైభవంగా శ్రీ కల్యాణవేంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : ఈవో ఎం.రవిచంద్ర

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం 8.15 నుండి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.


8లో




- అధిక దరలు
- నాణ్యత లేని పురుగు మందులు
అన్నదాత ఆందోళన



# గూడూరులో డీలర్ల దోపిడీ...!

అధికారుల ఉదాసీనతతో డీలర్లకు పండగ

ఆందోళనలో గూడూరు అన్నదాత!

**గూడూరు, మేజర్‌న్యూస్** ఎరువులు పురుగు మందుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా కార్యాలయాలకే పరిమితం అవుతూ మామూళ్ల ముసుగులో జోగుతుంటే అన్నదాతలు అధిక ధరలు నాణ్యత లేని పురుగు మందులతో అగచాట్లు పడుతున్నారు. విత్తనాల దశ నుంచి వ్యవసాయశాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాల్సి ఉన్నా కేవలం దుకాణదారులు ఇచ్చే శాంపుల్స్ మినహా వాటి పరీక్షలు ఫలితాలు అన్నీ తూతూ మంత్రమే అన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతో అన్నదాతలు నిండా మునుగుతున్నారు. రైతు ఒక మందు అడిగితే దుకాణదారులు మరో మందు కట్టబెడుతూ రైతులను దోచుకుంటున్నారు. యూరియా నుంచి మొదలౌతున్న దోపిడీ పురుగు మందులు, కాంప్లెక్స్ ఎరువులు అన్నింటా నకిలీవి దర్శనమిస్తున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. ఊరు పేరు లేని కంపెనీల పేరుతో కాంప్లెక్స్ ఎరువులు దుకాణాల్లో దర్శనమిస్తున్నా వ్యవసాయ అధికారులు మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వానికి పన్నుల ఆదాయం గండి పడుతోంది. దుకాణదారులు తమ దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేసి ఎరువులు, మందులు నిల్వ వివరాలు ధరలను పట్టిక రూపంలో ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ బోర్డు దుకాణాల్లో పేరుకు దర్శనమిస్తుంది తప్ప అందులో ఎటువంటి వివరాలు ఉండడం లేదని రైతులు పేర్కొంటున్నారు.


వివరాలు 5లో

# టిటిడీ లడ్డూ కల్తీ నెయ్యి పాపం తెదేపాదే..

- కప్పి పుచ్చుకునేందుకే వైసిపిపై తప్పుడు ప్రచారం.. చంద్రబాబు మాటలు
- ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరు : యంపి పి అనిల్ రెడ్డి..



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో కల్తీ నెయ్యి పాపం తెలుగు దేశం పార్టీదే ' తప్పించుకునేందుకే వైసిపి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అది వాళ్ళకు అలవాటే కాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మే స్థితిలో లేరు అన్న సంగతి కూడ చంద్రబాబుకు బాగా తెలుసు అని సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలకే ప్రజల నుంచి వ్యతిరేకత రావడం పై కూటమి ప్రభుత్వంలో గుబులు పుట్టిస్తోందని అంతే కాకుండా రాష్ట్ర ప్రజలు జగన్ వైపు ఉన్నారని ఇందులో భాగంగానే ప్రజా నాయకుడికి ఉన్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక ఈ లాంటి పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కాని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం భారత దేశంలో ఉన్న కొన్ని కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చంద్రబాబు అండ్ కో మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు . అసలు లడ్డులో వారు చెప్పినట్టు ఏమి లేదన్నది విచారణలో సిట్ అధికారులు తేలడంతో ప్రజలను ఆకర్షించడా నికి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకే కాకుండ దేశంలో ఉన్న హిందువులకు క్షమాణ చెప్పాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కృపా కర్‌రెడ్డి, జెట్టి వేణు, అలవల సురేష్, రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, హుస్సేన్, ప్రసాద్, రామక్రిష్ణారెడ్డి ' తదితరులు పాల్గొన్నారు.

## యు ఎఫ్ ఎస్ స్పెషల్ డ్రైవ్ సర్వేను పరిశీలించిన అధికారులు



**వాకాడు,మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ యు ఎఫ్ ఎస్ సర్వే కార్యక్రమమును ఆదివారం ఎంపీడీవో సాయి ప్రసాద్ తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సాయి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు ఎఫ్ ఎస్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ స్పెషల్ డ్రైవ్ లో స్వర్ణ గ్రామ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆయా పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లతో కలిసి యు ఎఫ్ ఎస్ సర్వే ను వేగవంతం చేయాలన్నారు, నిర్ణయించిన గడువు లోపు యుఎఫ్ఎస్ సర్వేను పూర్తిచేయాలని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో జరుగుతున్న యు ఎఫ్ ఎస్ సర్వేను ఎప్పటికప్పుడు ఎంపీడీవో సాయి ప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు సంబంధించిన స్పెషల్ అధికారుల ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

## పేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ



**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన నాగలాపురం గిరిధరరెడ్డి,మహేశ్వరి దంపతులచే 100 నిరుపేద కుటుంబాలకు అక్షయ సేవా సమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య,శ్రీరామసేన అధ్యక్షులు హరీష్ రెడ్డి చేతుల మీదుగా కూరగాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ పెద్ద మనసుతో 100 పేద కుటుంబాలకు 35 వేల రూపాయల విలువచేసే కూరగాయలను పంపిణీ చేసిన గిరిధరరెడ్డి దంపతులు అభినందనీయులని అన్నారు. కార్యక్రమంలో శ్రీరామసేన కార్యదర్శి శివకుమార్, బాబూరావు, శేఖర్,కిరణ్,తేజ, సుబ్బు, వంశీ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కంటి అద్దాలు పంపిణీ



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం చెందోడుకు చెందిన ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మెట్టులో 25 మంది పేదలకు ఆదివారం కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి,దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి స్థానిక నాయకులు పుచ్చలపల్లి నరేష్ రెడ్డి చేతుల మీదుగా పేదలకు కళ్లద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోట పట్టణానికి చెందిన కంటి వైద్యులు వి రమేష్,ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ,కార్యదర్శి ఎం విజయలక్ష్మి,గ్రామస్తు లు పాల్గొన్నారు.

## వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో వసంత్‌కి సన్మానం

**గూడూరు, మేజర్‌న్యూస్** అల్లూరు ఆది శేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో వాకర్స్ హెల్త్ క్లబ్ జనరల్ సెక్రటరీ వసంత కుమార్‌ని ఘనంగా సత్కరించారు. ఆదివారం ఉదయం ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో గూడూరులోని ఏడవ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన వసంత్‌కుమార్‌ను వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వసంత్ కుమార్ అందరితో బాగుంటాడని, మంచి వ్యక్తి కాబట్టే ఇంతకమునుపు రెండు సార్లు ఎపిపిగా పనిచేశారని ఇప్పుడు మూడవసారి రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదవయ్య, పివికె శర్మ, బొద్దు కృష్ణయ్య, పురుషోత్తం, విజయ్ , బాషా, లాయర్ సాయి, పెటేటి శ్రీను, వైభవ్ రాజు, ప్రభాకర్, శశి, లవ, సుమన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి కరపత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిట్టమూరు మేజర్ న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండ లంలో బ్రహ్మోత్సవాలు నిర్వ హించనున్న ఆలయాల కరపత్రాలను గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదివారం ప్రారం భించారు. తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో యాకశిరి తిప్పపై ఆయా ఆలయాల కమిటీ చైర్మన్ లు,సభ్యుల ఆధ్వర్యంలో కరపత్రాలను ప్రారంభించారు. యాకశిరి పాటిమిట్టలో కొలువైన కామాక్షి సమేత నగరీశ్వర స్వామి,యాకశిరి తిప్పపై వెలసిన గౌరీ సమేత భువనేశ్వర స్వామి ఆలయాల కరపత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజలపై దేవదేవుడు ఆశీస్సులు ఉండాలని,ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధ లతో ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బసివిరెడ్డి కృష్ణారెడ్డి,పెల్లేటి వెంకట సుబ్రహ్మణ్యం నాయుడు(అబ్బాయి నాయుడు),ఓడూరు ముద్దుకృష్ణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి,వేమసాని శ్రీనివాసులు నాయుడు,పార్టీ మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,గుండుబోయిన కస్తూరయ్య యాదవ్,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మోహన్ రెడ్డి, మనోజ్ రెడ్డి,దొడ్డగ వెంకట రమణయ్య, సుంకర కృష్ణ యాదవ్,కల్లూరు మణి, నరమాల శ్రీహరి,బందిలి అంకయ్య, శిఖామణి, వేగూరు గోపాలయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు..తహసిల్దార్

**వాకాడు, మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో నిర్వహించ సమీక్షకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు వర్చువల్ గా హాజరు కావాల్సి ఉన్నందున సోమవారం జరగవలసిన పీజీఆర్ఎస్ కార్యక్రమమును ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రద్దు చేయడం జరిగిందని మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు.

## రామచంద్ర నాయుడు కుమారుడి వివాహానికి హాజరైన నారా భువనేశ్వరి



**వి.కోట, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట లోని జి.యం.ఆర్ కళ్యాణ మండ పంలో శనివారం జరిగిన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపా ధ్యక్షుడు సి రామచంద్ర నాయుడు కుమారుడి వివాహానికి రాష్ట్ర ముఖ్య మంత్రి సతీమణి నారా భువనేశ్వరి హాజర య్యారు. అనంతరం భువనేశ్వరి వధూవ రులను ఆశీర్వదించారు. ఇదే కార్యక్రమానికి జిల్లా నుంచి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు , మంత్రులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున వివాహానికి హాజరయ్యారు. అఖిలపక్ష నాయ కులు సైతం అజాత శత్రువుగా పేరుగాంచిన ముద్దుగా పిలిచే రామన్న కుమారుడి మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. ఇదే కార్య క్రమంలో ముందుగా స్థానిక పలమనేర్ శాసనసభ్యులు యన్. అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షణ్ము గం,ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ తో పాటు పలువురు ప్రజా వి.కోట మండల ప్రతినిధులు,వికోట మండల నాయకులు,రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్ ఎ.యం.రంగనాథ్, మండల అధ్యక్షుడు రాంబాబు నాయుడు,సీనియర్ నాయకులు,ధీరజ్,శబరీష్, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చెన్నంపల్లి వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ ఎన్నిక



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం చెన్నంపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డిల పర్యవేక్షణలో, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాల్యం శివయ్య,మాజీ మండ ఎంపీటీసీ నాగరాజ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్షులు పార్టీ అధ్యక్షుడు: టి. రమేష్ రైతు విభాగం: జి. రఘునాథ్ రెడ్డి బి.సి. సెల్: టి. మణి ఎస్.సి. సెల్: ఇ. మార్కండేయులు విద్యార్థి విభాగం: టి. గజేష్ సోషల్ మీడియా: టి. రాజా యువజన విభాగం: ఇ.. రాజ మహిళా విభాగం: టి. లక్ష్మి ప్రధాన కార్యదర్శులు: ఎ. సురేష్, టి. విజయ్, ఆర్. భాను, టి. వీరయ్య, కార్యదర్శులు ఇ. కృష్ణయ్య, ఎన్. నాథముని, కె. గంగాధరమ్, పి. సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

## 12న జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్** ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు కోరారు. ఆదివారం గూడూరు పట్టణ ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్ అధ్యక్షతన సమావేశంలో ముఖ్య అతిథులు గా నెల్లూరు జిల్లా సి.పి.ఎం పార్టీ కార్యదర్శి మూలం రమేష్, తిరుపతి జిల్లా సి.పి.ఎం పార్టీ కార్యదర్శి వశీద వాసి నాగరాజు, నెల్లూరు జిల్లా సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు తిరకాల సుధాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు.



# సిర్డ్స్ సంస్థ స్కాలర్‌షిప్స్ పంపిణీ

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : శాప్ చైర్మన్ రవి నాయుడు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** విద్యార్థులు చదువులతో పాటు క్రీడా పోటీలలో రాణించాలని, క్రీడాకారులకు సాయం అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని, క్రీడలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బ్యాక్ టు స్కూల్ అనే కార్యక్రమం ద్వారా కొండవీటి వెంకట రవి స్కాలర్షిప్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ రవి నాయుడు హాజరై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మౌర్యతో కలిసి 150 మంది పిల్లలకు 28 లక్షల స్కాలర్షిప్లను అందజేశారు. వారు మాట్లాడుతూ ఆడపిల్లలు తల్లిదండ్రి లేకపోతే సమాజంలో ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో అలాంటి సమయంలో మేమున్నామని సిర్డ్స్ సంస్థ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు కాంక్షిస్తూ స్కాలర్షిప్లు అందివ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆడపిల్లలు తమ కాళ్ళ మీద నిలబడాలంటే విద్యతోనే సాధ్యమని తెలిపారు. స్కాలర్షిప్లు అందుకున్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎస్వియూ విసి టాటా నర్సింగరావు మాట్లాడుతూ తల్లి తండ్రి లేని పిల్లలను గుర్తించి వారిని ఉన్నతకు సిర్డ్స్ సంస్థ స్కాలర్షిప్పులు అందివ్వడం అభినందనీయమన్నారు. సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ సిర్డ్స్ సంస్థ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేస్తున్నామని, అందులో భాగంగానే ఈ ఏడాది 150 మంది పిల్లలకు 28 లక్షల రూపాయలు అందజేసినట్లు పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు, స్కాలర్షిప్ అందుకున్న పిల్లలు అందరూ ఉన్నతలక్ష్యంతో చదివి తమ ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ పేద పిల్లల కోసం పని చేస్తున్న సిర్డ్స్ సంస్థకి అభినందనలు తెలిపి స్కాలర్షిప్ అందుకున్న పిల్లలు ఉన్నతంగా తిరిగి మీరు మరొకరికి సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మెజీషియన్ శ్యామ్ జాదూగర్ మాట్లాడుతూ పిల్లలు అందరూ మానసిక ఒత్తిడి లేకుండా చదవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి శ్రీనివాసులు, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, టిడిపి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రామయ్య, సిర్డ్స్ సంస్థ ప్రతి నిధులు, పిల్లలు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్లకు 17 మంది ఎంపిక



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ ఆదివారం పుంగనూరు నోబుల్, మదనపల్లి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మదనపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించు ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం లైన్స్ క్లబ్ లో జరిగింది. ఈ శిబిరంలో 17 మంది ఆపరేషన్లకు ఎంపికైనట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ డాక్టర్ శివ, అమరావతి సురేష్, రజి అహ్మద్, బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఐ హాస్పిటల్ సిబ్బంది ,కంటి సమస్య లు ఉన్న ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించిన నవీన్ కుమార్ రెడ్డి



**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి పర్యటనకు విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను బిజెపి రాష్ట్ర నేత పి నవీన్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ లు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని నవీన్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఏడాది ప్రస్థానం సందర్భంగా జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గంలో బిజెపి శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

## సైబర్ క్రైమ్, పోరెన్సిక్ పై అవగాహన

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూ న్యాయ విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజుల పాటు జరుగుతున్న న్యాయోత్సవ్-2026 కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆదివారం లా విద్యార్థులకు పలు అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉదయం సెషన్లో డాక్టర్ అండ్ లా అనే అంశంపైన న్యాయశాస్త్ర విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండవ సెషనల్లో ఫస్ట్ ఇన్ఫర్మేషన్ టు పోలీస్ అండ్ క్రైమ్ అనే అంశపైనా, మూడవ సెషన్లో సైబర్ క్రైమ్ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్ అనే అంశపైనా పూర్తి స్థాయిలో నిపుణులు అవగాహన కల్పించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ మెడికల్ కళాశాల డాక్టర్ రామమోహన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ కుమార్, తిరుపతి సైబర్ క్రైమ్ సెంటర్కు చెందిన జగదీష్ నాయుడు, దనంజయ, కార్యక్రమ నిర్వాహకులు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, వర్సిటీ లా అధ్యాపకులు, ఎస్వీయూ పరిధిలోని పలు లా కళాశాల నుంచి సుమారు 300మంది డెలిగేట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ రద్దు చేయాలని సదస్సులో వక్తలు డిమాండ్




**పలమనేరు, మేజర్‌న్యూస్** పలమనేరు మండలంలో ఆదివారము 8వ తేదీన ప్రైవేట్ కళాశాల నందు సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా జై గిరిధర్ గుప్తా ఎల్.ఐ.సి కుమార్ స్వామి లేబర్ కోడ్ ని గురించి వారు బోధించినారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని స్థానిక రాష్ట్ర నాయకుడు వ్యవసాయ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ దళాల సుబ్బారావు, సి.ఐ.టి.యు గిరిధర్ గుప్తా, ఐ.ఎఫ్. టి. యు. రాష్ట్ర నాయకురాలు అంగన్వాడి ఆర్. వి జ్యోతి, ఏ. యు. టి. ఎస్. రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు,కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడు రద్దు చేయాలని సదస్సు జరిగినది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లో కార్మికులకు, ఉద్యోగులకు, నష్టం వాటిల్లే విధంగా పనిగంటలను పెంచి కార్మికుల హక్కులను హరించడం,అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ విబిజి రాంజీ అనే పేరుతో, కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకుని రావడం, రైతులకు, కార్మికులకు నష్టం కలిగించే విధంగా జీవోలను తీసుకొని రావడంతోఅదేవిధంగా 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 రూపాయల సాధన కోసం, గ్రామీణ, ప్రాంత వ్యవసాయ, ఉపాధి కూలీలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు, బిల్డింగ్ కార్యదర్శి జయంతి, రాజా, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అంగనవాడి వెంకటరత్న, ఆశా వర్కర్ పద్మ,భాగ్య, ఏ ఐ టి సి శంకర,సుబ్రహ్మణ్యం, ప్రజా నాటక మండలి ప్రతాప్, ఆర్టీసీ భాష, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మక్రియల్లో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలోని పలువురు వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుల ఇంట జరిగిన శుభ స్వీకరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. తిరుపతి నగరంలోని కట్టకిందపల్లికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమాని నల్లందుల బాలు అమ్మమ్మ పాముల మునెమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె దశదిన కర్మక్రియలకు హాజరై ఆ కుటుంబీకులను పరామర్శించారు. చంద్రగిరి మండలం రాయలపురంకు చెందిన వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడు బాలాజీ తండ్రి గెద్ది సురేష్ ఇటీవల మరణించడంతో ఆయన దశదిన కర్మక్రియలకు హాజరై నివాళులు అర్పించారు. రామచంద్రాపురం మండలం దేశూరి కండ్రిగ గ్రామంలో వున్న వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరుడు వంశీకృష్ణ నానమ్మ బండారి చెంగమ్మ దశదిన కర్మక్రియల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## మూత్రశయం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మూత్రశయం వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యూరాలజీ శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ కాశీ విశ్వనాథ్ గాలి అన్నారు. మండలంలోని పాత గుంట గ్రామంలో మూత్రాశయం వ్యాధుల పట్ల గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తార మల్టీ స్పెషాలిటీ వైద్యశాల అధినేత,యూరాలజీ వైద్య నిపుణులను గ్రామీణ వైద్యులు సన్మానించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు చిరంజీవి రెడ్డి, పాత గుంట కు చెందిన రామచంద్ర భూపతి, దేవరాజులు, మండలంలోని గ్రామీణ వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి పై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ' ఆధ్వర్యంలో టిటిడి లడ్డూ ప్రసాదంలో గత ప్రభుత్వంలో కల్తీ నెయ్యి వాడినట్లు ఆరోపిస్తూ ఆదివారం సూళ్లూరుపేట పట్టణంలోన పాండురంగ దేవాలయం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ కమిటీ నిర్ధారించినట్లు వెల్లడైయిందని అన్నారు. ఇదంతా గత వైసిపి పాలనలో జరిగిందని దీని కారణంగా దేశంలో ఉన్న హిందువుల మన్ భావాలను దెబ్బతీసిందని ఎమ్మెల్యే విజయశ్రీ, విమర్శించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏ యంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, కొక్కు శంకరయ్య, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కిషోర్, దంతాల రవి, మురళీ రెడ్డి, టికె శ్రీనివాసులు, హరి, అలీబాయ్, అంజీ, శ్రీనివాసులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేత వి వాసుదేవనాయుడు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఈదులగుంట సాయి బాబు గుడివీధి డి గణేష్ అనారోగ్యంతో మరణించారు, విషయం తెలుసు కొని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మృతుడు పార్థివ దేహానికినివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతుడు అంతక్రియలు ఖర్చులకు తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు, వారితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై శ్రీకపిలేశ్వరస్వామివారి దర్శనం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన ఆదివారం రాత్రి 7నుండి హంస వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామి వారు తిరుపతి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా కళాబృందాల కోలాటాలు, భజనల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించారు. ఆది దంపతులైన స్వామి, అమ్మవార్లు హంస మిథునం(దంపతులు)లా గోచరిస్తారు. వారి వల్లనే అష్టాదశ విద్యలు పరిణమించాయి. పాలను, నీటిని వేరు చేసే వివేకం అలవడింది. కపిలాది యోగీశ్వరుల మానస సరస్సులో హంస జంటగా స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తున్నారు. వాహనాసేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

















# ముగిసిన సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

ఎస్వి ఆర్ట్స్ కళాశాల తేడా మైదానం వేదికగా రెండు రోజులు పాటు జరిగిన ఐదవ సీనియర్ సౌత్‌జోన్ షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటెలిజెన్స్ అదనపు కమిషనర్ వెంకటరాయుడు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, నిత్యం క్రీడలు సాధనం చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. మరో అతిథి ఏపీబాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని, సంస్కృతికి తగ్గట్టుగా వివరించడమే క్రీడాకారు లక్షణమని తెలిపారు. పోటీలకు సహకరించిన శాప్ అధికారులను సిబ్బందిని అభినందించారు. జరిగిన పోటీలలో సీనియర్ పురుషుల విభాగంలో పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు చెందిన జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచాయి. మహిళా విభాగంలో తెలంగాణ కేరళ ఏపీ జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఏపీ షూటింగ్ బాలా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశరాముడుని ఘనంగా సత్కరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ అబ్జర్వర్ శశిధర్, పోటీల నిర్వహకులు నాగరాజా, రాయలసీమ జోన్ షూటింగ్ బాల్ చైర్మన్ నరేష్, ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు, చిత్తూరు జిల్లా చైర్మన్ మహేష్, విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# శ్రీవారి నామసంకీర్తనతో అశాంతి దూరం: ఆనందతీర్థాచార్యులు

## తిరుమలలో ఘనంగా ప్రారంభమైన శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వరుని నామసంకీర్తన ద్వారా సమాజంలో అశాంతి దూరమవుతుందని టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు చెప్పారు. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం తిరుమల ఆస్థాన మండపంలో ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ప్రసంగిస్తూ, వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో విచ్చేసిన భజన మండళ్ల సభ్యులకు ఆస్థాన మండపంలో ధార్మిక శిక్షణ, హరిదాస కీర్తనల్లో అంత్యాక్షరి, దాససాహిత్యంలో రసప్రశ్నల స్పర్థ, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకకు చెందిన 3 వేల మంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.






# విద్యతోనే ప్రతి ఒక్కరి జీవితంలో ఆర్థిక అభివృద్ధి సాధ్యం

## సిర్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్స్ పంపిణీ

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విద్యతోనే ప్రతి ఒక్కరి జీవితంలో ఆర్థిక అభివృద్ధిసాధ్యం అవుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బ్యాక్ టు స్కూల్ అనే కార్యక్రమం ద్వారా కొండవీటి వెంకటకవి స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమం వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నగరపాలక సంస్థ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆడపిల్లలు తల్లి,తండ్రి లేకపోతే సమాజంలో ఎలాంటి ఇబ్బంది పడుతున్నారని, అలాంటి సమయంలో సిర్డ్స్ సంస్థ మీలాంటి పిల్లలను గుర్తించి స్కాలర్షిప్ ఇవ్వడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఆడపిల్లలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలి అంటే అది చదువు ద్వారానే సాధ్యమన్నారు. అలాగే చదువు ఉంటేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ 150మంది పిల్లలకు రూ.28లక్షలు స్కాలర్షిప్ అందజేయడం చాలా అభినందనీయమని, స్కాలర్షిప్ తీసుకున్న పిల్లలు చదువులలోనే కాదు ఆటల్లో కూడా రాణించాలని క్రీడలకు సంబంధించి ఎటువంటి సాయం చేయడానికి అయినా ప్రభుత్వం ముందు ఉంటుందని క్రీడలను ప్రోత్సహించడమే నా లక్ష్యం అని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి టి.నరసింగరావు మాట్లాడుతూ సిర్డ్స్ సంస్థ తల్లి తండ్రి లేక లేని పిల్లలను గుర్తించి వారికి చదువు కోసం స్కాలర్షిప్స్ అందజేయడం చాలా అభినందనీయం అని తెలుపుతూ, మా నాన్న కూడా తనకున్న తక్కువ జీతంతో మమ్మలి చదివించారని. చిన్నప్పుడు కష్టపడి కాకుండా ఒక్క లక్ష్యం పెట్టుకుని ఇష్టపడి చదివానని తెలిపారు. మీరందరూ కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి చదువు కోవాలని తెలిపారు చదువు ఒకటే మనిషిని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడు తుందని తెలిపారు. సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడు తూ సిర్డ్స్ సంస్థ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేస్తుందని, అందులో భాగంగా ఈ సంవత్సరం 150 మంది పిల్లలకు 28 లక్షల రూపాయలు అందజేశామన్నారు. జిల్లా గ్రామీణభిరుద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు, మాట్లాడుతూ స్కాలర్షిప్ అందుకున్న పిల్లలు అందరూ కూడా ఉన్నతలక్ష్యం తో చదవాలి అని అపుడే తను అనుకున్న లక్ష్యం సాధిస్తారు అని తెలిపారు. తుడా సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పేద పిల్లలకోసం పని చేస్తున్న సిర్డ్స్ సంస్థకి అభినందనలు తెలియజేస్తూ స్కాలర్షిప్ అందుకున్న పిల్లలు అందరూ కూడా ఉన్నతంగా ఎదగాలని మీరూ కూడా మరొక్కరికి సహాయం చేయాలి అని తెలిపారు. ప్రముఖ మెజీషియన్ శ్యామ్ జాదూగర్ మాట్లా డుతూ పిల్లలు అందరూ మానసిక ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ ప్రతి నిధులు, పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# శివరాత్రి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

**బియన్.కండ్రిగ, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం శ్రీఉమామహేశ్వరస్వామి మహాశివరాత్రికి సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆలయ ధర్మకర్త,ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధర్మకర్త ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ నేపథ్యంలోనే శ్రీపాండురంగ కోలాట బృందం సభ్యులు కోలాట ప్రదర్శన చేస్తాయన్నారు. శివరాత్రి వేడుకల్లో ప్రతిరోజు కూడా ఆలయాన్ని సందర్శించే భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు.మహాశివరాత్రి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు యుగంధర్ రెడ్డి, కార్యదర్శి శశికిరణ్ రెడ్డి,కోశాధికారి ప్రతాపరెడ్డి, సభ్యులు శ్రీధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి, నరేష్ రెడ్డి, మునికుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



# రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సమయం ఆసన్నమైనది

**రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభం**
**పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ సమాయత్తం**
**మార్చి 9 నాటికి తుది ఓటర్ల జాబితా సిద్ధం**
**ఎన్నికల సంకేతాలతో పల్లెల్లో వేడెక్కిన రాజకీయం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 2026 మార్చి నెలాఖరులో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేశాయి. ఏప్రిల్లో ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండటంతో, గడువులోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది. మార్చి 9వ తేదీ నాటికి అన్ని గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు, పంచాయతీ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డుల వారీగా విభజన చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

**స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు**

గ్రామాలు, పట్టణాల్లో వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాల తయారీకి నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) శరవేగంగా కసరత్తు చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు వీలుగా గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా మున్సిపాలిటీలు, నగరాల్లోనూ వార్డులు, డివిజన్ల వారీగా కొత్త ఓటర్లజాబితాలు సిద్ధం చేయాలంటూ రాష్ట్రఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని శుక్రవారం మూడు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేశారు. 2026 జనవరి 1వ తేదీకి 18ఏళ్లు నిండిన వారికీ ఓటు హక్కు కల్పించేలా కొత్త ఫొటోఓటర్ల జాబితాలను మార్చి 9 నాటికి ప్రచురించాలని కలెక్టర్లకు, డీపీఓలు, మున్సిపల్, నగర కార్పొరేషన్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. 75 మున్సిపాలిటీల్లో వాటి పదవీ కాలం మార్చి 17తోనే ముగియనుంది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, నగర కార్పొరేషన్ అన్నీ కలిపి 123 ఉండగా.. అందులో ప్రస్తుతం 100 మున్సిపాలిటీల్లో పాలకవర్గాలు కొనసాగుతుండగా, మిగిలి నవాట్ల వివిధ రకాల కోర్టు కేసులు తదితర కారణాలతో ఎన్నికలు జరగని విషయం తెలిసిందే. ప్రస్తుతం పాలకవర్గాలు ఉన్న మరో 13 మున్సిపాలిటీలు,నగర కార్పొరేషన్లలో ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీకాలం ముగియనుంది. వీటికి తోడు 2021లో ఎన్నికలు జరిగిన పంచాయతీల పాలకు వర్గాల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనుంది.




**ముందస్తు ప్రణాళికతో ముందుకు...** స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగియనున్నందున గడువులోపే ఎన్నికలు జరిపేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని గత ఏడాది సెప్టెంబరు 3నే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి వివిధ సందర్భాల్లో ఆమె మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులతోనూ భేటీ అయ్యారు. తాజాగా శుక్రవారం మరో విడత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో వార్డుల పునర్ వర్గీకరణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్త పంచాయతీల ఏర్పాటువంటి ప్రక్రియ అమలుపై వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఈ సమావేశం తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాల రూపకల్పనపై ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసి నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ ఈ ఏడాది దాదాపు అసాధ్యమేనని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. నిర్ణీత గడువులోగా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఎన్ని కల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చేపడు తున్న చర్యలకు ప్రభుత్వ పరంగా తగిన సహకారం లేకపోవడం గమనార్హం. రిజర్వేషన్ల ఖరారులో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు బీసీ డెడి, కేటెడ్ కమిషన్ నివేదిక రూపకల్పననూ పూర్తి చేయకపోవడంతో స్థానిక ఎన్నికలు ఈ ఏడాది అను మానమేనని సమాచారం. అయితే, నిర్ణీత గడు వులోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన వంతుగా కసరత్తు చేపడుతోంది. దీనిలో భాగంగానే ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

## కళ్యాణ వేదిక వద్ద భక్తులకు అందుబాటులో వివిధ పూజలు

**పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహణ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని శ్రీవారి కళ్యాణ వేదిక వద్ద ఉన్న పురోహిత సంఘం ఆధ్వర్యంలో భక్తులు, గృహస్తులకు అవసరమైన వివిధ సంప్రదాయ పూజ కార్యక్రమాలను నిర్దేశిత రుసుముతో నిర్వహిస్తున్నారు. ఈ పురోహిత సంఘం ద్వారా వివాహం, ఉపనయనం, సత్యనారాయణ వ్రతం, నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వాహన పూజ తదితర ముఖ్యమైన ధార్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాలను తక్కువ ఖర్చుతో చేసుకునేవిధంగా టీటీడీ అందుబాటులో ఉంచింది.

**కళ్యాణ వేదిక వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఫీజులు**

వివాహం ఉచితం, ఉపనయనం రూ.300, సత్యనారాయణ వ్రతం రూ.300, కేశఖండన రూ.200, నామకరణం రూ.200, అన్నప్రాసన రూ.200, అక్షరాభ్యాసం రూ.200, వాహన పూజ రూ.200, చెవిపోగులు కుట్టడం రూ.50, చెవిపోగులు కుట్టడం (కాటేజ్‌లో) రూ.100, మేళం (ఒక సెట్టు) రూ.100, మేళం (రెండు సెట్లు), రూ.300, దస్త్ర పూజ రూ.200, ఇతర ధార్మిక కార్యక్రమాలు రూ.200 చెల్లించాల్సన్నారు. భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం తిరుమల కళ్యాణ వేదిక వద్దనున్న పురోహిత సంఘాన్ని సంప్రదించవచ్చు.





## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ దానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఒత్తిళ్లతో నలిగిపోతున్న పంచాయతీ కార్యదర్శులు

(మొదటిపేజీ తరువాయి)

పెన్షన్ల పంపిణీ, తడి చెత్త పొడి చెత్త సేకరణ, ఇలా దాదాపుగా పలు సేవా కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శి కిందకు వస్తాయి, వీటి అన్నిటిని పంచాయతీ కార్యదర్శి తన సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్నప్పటికీ, స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు కొంతమంది పంచాయతీ పరిలో కొన్ని కార్యక్రమాలలో తలదుర్చి, మేము అధికారంలోకి వచ్చాం మా మాటే వినాలి, మేం చెప్పిందే చేయాలి, అంటూ కొంతమంది కార్యదర్శులను ఇబ్బంది పెట్టడంతో పంచాయతీ కార్యదర్శులు మానసికంగా కుమిలిపోతున్నారు, అదేవిధంగా కొన్ని పంచాయతీలలో ప్రస్తుతం ఉన్న సర్పంచులు మేము ఇంకా పదవిలో ఉన్నాం కాబట్టి, మేం చెప్పింది చెయ్ మా పనులు చేయలే మా మాటే వినాలంటూ, పంచాయతీ కార్యదర్శులను హెచ్చరిస్తున్నారు, వీరి మధ్యలో పంచాయతీ కార్యదర్శులు మానసికంగా కుంగిపోతున్నారు. మరొక వైపు పై అధికారులు హౌస్ టాక్స్ కలెక్షన్, వివిధ అంశాలకు సంబంధించిన రిపోర్టులు, జూమ్ మీటింగ్ లు ఇతర టార్గెట్లతో, ఒత్తిళ్ళ తో పంచాయతీ కార్యదర్శులును ఇబ్బం పెట్టడంతో లో లోన బాధపడుతూ ఎవరికి చెప్పుకోలేక తెలియక మదన పడుతు, అనారోగ్యం పాలవుతూ బీపీలకు షుగర్లకు గురవుతున్నారు. ఇకనైనా పంచాయతీలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు పంచాయతీ కార్యదర్శుల విధులకు అడ్డం కలిగించకుండా, అధికార పక్షం ప్రతిపక్ష నాయకులు కలసి పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తారని కోరుకుందాం.

## గూడూరులో డీలర్ల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

యూరియా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వార ఆర్ఎస్‌కె(రైతు సేవా కేంద్రాలు)ల ద్వారా రైతులకు అంస్తుం. ఆర్ఎస్‌కెల్లో రైతులకు యూరియా రూ.270 నుంచి 280 మధ్య లభిస్తుంటే దుకాణాల్లో రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు కావల్సినంత యూరియా నిల్వలు ఉన్నాయి సక్రమంగా సరఫరా చేయండి అని చెపుతున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆర్ఎస్‌కెల ద్వార రైతులకు యూరియా సరఫరా చేస్తే తమకు అందుతున్న మామూళ్లు తగ్గి పోతాయని దుకాణాల్లోనూ కొనుగోలు చేసుకోవాలంటూ రైతులకు సూచిస్తున్నారు. 60-40 శాతం వంతున యూరియా ఆర్ఎస్‌కెలు డీలర్లకు ప్రభుత్వం సరఫరా చేస్తుండడంతో రైతులు దుకాణాల వద్దకు వెళ్లి తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే దుకాణాలకు వెళ్లమంటున్న అధికారులు అక్కడ ధరలను నియంత్రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దుకాణదారులకు యూరియా ఎన్ని లోడ్‌లు వచ్చిందో గుర్తించి టన్నుకు రూ.5వేలకు వసూలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అన్నదాతల నుంచి యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నా తేలిగ్గా తీసుకుంటున్నారు. దీంతోపాటు కొన్ని దుకాణ యజమానులు అనుమతి లేని విధంగా సరుకులు తెచ్చి విక్రయిస్తున్నట్లు తెల్సిం. పురుగు మందులైతే అడ్రస్ లేని కంపెనీలవి తీసుకు వచ్చి రిజిస్ట్రర్ కంపెనీల మందుల వలే విక్రించుకని జేబులు నింపుకుంటున్నారు. దీంతో బయో ఉత్పత్తులను రైతులకు కట్టబెడుతూ దోచుకుంటున్నా వ్యవసాయాధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ఇకనైనా అధికారులు ఎరువుల పురుగు మందుల దుకాణాలపై నిఘా ఉంచి అన్నదాతలకు నియంత్రిత ధరలకే సరుకులు అందేలా చూయాల్సి ఉంది.



## లక్ష్మన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన మాధవరెడ్డి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నేతిగుట్లపల్లి పంచాయతీ ఆవులవారిపల్లికి చెందిన గద్దూరి వెంకటరమణ తండ్రి గద్దూరి లక్ష్మన్న ఆదివారం స్వర్గస్తులయ్యారు. మండల సీనియర్ టిడిపి నాయకులు మాధవరెడ్డి వారి గ్రామానికి వెళ్లి అతని మృతిదేహానికి నివాళులు అర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో చైతన్య రాయల్, గంగాధర్, రమణ, హరి, మాజీ సర్పంచ్ భీమ గాని పల్లి రమణ,సతీష్, సిన, హరి,నారాయణ,వెంకటప్ప, విజయ్ కుమార్, గంగులప్ప, శంకర పాల్గొన్నారు.



## కోర ప్రమీలమ్మ కర్మ క్రియల్లో పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని మిట్ట కండ్రిగ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కోరచంద్ర శేఖర్ నాయుడు తల్లి ప్రమీలమ్మ కర్మ క్రియల్లో ఆదివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ తనికొండ కేశవులు నాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోర హరిప్రసాద్ నాయుడు,లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు ,ధనంజయల్ రాయల్, మాధవయ్య ,ప్రసాద్ పాల్గొన్నారు.



## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు : తహసిల్దార్

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సోమవారం నిర్వహించాల్సిన పీజిఆర్ఎస్ కార్యక్రమం రద్దయినట్టు చిట్టమూరు తహసిల్దార్ రామయ్య తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రులు, వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులతో సమీక్ష నేపథ్యంలో జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరు కావాల్సిన క్రమంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నేడు రద్దయిన్నట్లు తహసిల్దార్ రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కన్నవరం హరిబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అమరావతి రాజధానిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మాజీ ఎమ్మెల్సీలు బచ్చల పుల్లయ్య, గౌనివారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలాక్షి, గాండ్ల,తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కన్నవరం హరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దలతో కలిసి కన్వీనర్ గాండ్ల విశాలాక్షి హరిబాబు ఎలక్షన్ ముందు గాండ్ల కులస్తులకు ఇచ్చిన బిసి డిక్లరేషన్‌లో భాగంగా డిమాండ్ల వినతి పత్రాన్ని సీఎంకి అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## విద్యార్థుల ఆందోళనతో దిగివచ్చిన అధికారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో బీఈడీ చదువుతున్న విద్యార్థులకు సంబంధించి మొదటి సెమిస్టర్ ఫీజులు రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనివిధంగా భారీ ఎత్తున పెంచారని ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వర్సిటీలో నిరసన తెలిపారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన అధికారులు ఫీజు రూ.2118 నుంచి రూ.1750లకు తగ్గించారు. పోరాట ఫలితంగా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపశమనం కలిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, వినోద్, పవిత్ర, నరసన్న, అనిత నరేంద్ర, మహేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పీహెచ్ఎ సబ్మిషన్ ఫీజులు, ఎంబీఏ ఫీజులు సైతం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలపై వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడ్జెట్ సమావేశాలు సందర్భంగా జరగనున్న శాసనసభ సమావేశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలపై గళం వినిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయనను వారి నివాసం వద్ద కలిసి వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 7విడతల ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలో రూ.7వేల కోట్లు ప్రభుత్వ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలకు ఫీజులు చెల్లించలేక చదువులు మానేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ వంటి కోర్సులు చేస్తున్న విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా గత రెండు ఏళ్లుగా మానసికంగా కుంగిపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, సభ్యులు వెంకటలక్ష్మి, రవీంద్ర, శ్రీనివాసులు అజయ్, మార్కండేయులు, మారుతి పాల్గొన్నారు.



## కల్తీనెయ్యిలో వైష్ణవి డెయిరీ కీలక పాత్ర : ఉయ్యాల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డులో ఉపయోగించే కల్తీనెయ్యిలో పునబాక గ్రామంలో ఉన్న శ్రీ వైష్ణవి డెయిరి కీలక పాత్ర పోషించదని నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. మండలంలోని పునబాక వైష్ణవి డెయిరి నందు జనసేన అధిష్టానం ఆదేశాలు మేరకు స్థానిక జనసేన యువనాయకులు తాళ్లరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తిరుమల నుండి నెయ్యి కాంట్రాక్టు అనేది 1500కిమీ పరిధిలో ఉండాలనే నిబంధన ఉండడంతో బోలె బాబా డెయిరి వైష్ణవి డెయిరి షేర్లను కొనుగోలు చేసిందన్నారు. పల్లి చిక్కి, ఇడ్లీ పిండి, దోస పిండి, చపాతీలు తయారుచేసుకునే వైష్ణవి డెయిరి నెయ్యి కల్తీ కేంద్రంగా మారిందన్నారు. అసలు నెయ్యి తయారుచేసే సామర్థ్యం లేని కంపెనీలతో పామాయిల్ వ్యాపారస్తులు కల్తీనెయ్యి నెట్వర్క్ ఒప్పందం కుదుర్చుకున్నరన్నారు. ఈ విషయాలు అన్నీ స్పష్టంగా సిబిఐ - సిట్ ఛార్జ్ షీట్‌లో అధికారులు పేర్కొన్నారన్నారు. ఇడ్లీ పిండి, దోస పిండి అమ్ముకునే వారితో కలిసి వైసీపీ నాయకులు చేతులు కలిపి తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసారన్నారు. వైసీపీ కుట్ర పూరీతంగా చేసిన ఈ పాపాన్ని ఒప్పొకొని ప్రాయశ్చితం చేసుకొని బాద్యులందరు చట్టపరమైన శిక్షను అనుభవించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, పెళ్లకూరు మండలఅధ్యక్షులు మల్లం విజయ్, నాయుడుపేట డైరెక్టర్ గిండి సతీష్, ఓజిలి మండల అధ్యక్షులు గోపి, నాయుడుపేట ూవీజ డైరెక్టర్ కామిరెడ్డి కేశవులు రెడ్డి, నాయుడుపేట మండల ఉప అధ్యక్షు లు బొల్లకాయల కిరణ్, పోలేరమ్మ కమిటి మెంబర్ బాలు శెట్టి, పెళ్లకూరు మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను, అరిగళ్ల శివ జన సేన నాయకులు సుమతిరావు, రాజు, శోభన్, గురునాధం, సురేష్, సంయుక్త కార్యదర్శిలు ఓబ్బు చంద్రశేఖర్, సందీప్, ప్రభు ఉపేంద్ర , జ్యోతిష్, బాను ప్రకాష్, పవన్కల్యాణ్, వీర మహిళలు, రోహిణి, సల్మా, హేమలత, జన సైనికులు, పాల్గొన్నారు.



## మండలంలో మధుసూదన్ నాయుడు పర్యటన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వనమలదిన్నె గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో ఆదివారం నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు మధునూదన్‌నాయుడు పాల్గొన్నారు. నేతిగుట్లపల్లి పంచాయతీలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గద్దూరి వెంకటరమణ (పులి) తండ్రి గద్దూరి లక్ష్మన్న భౌతికకాయానికి నివాళులర్పించారు. పుంగమ్మచెరువును హంద్రీనీవా జలాల ద్వారా నింపడం చాలా ఆనందకరమని చంద్రబాబు నాయడుకి పుంగనూరు ప్రజలతరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియా టిడిపి నాయకులు యదుశేఖర్ నాయుడు సోమల మార్కెట్‌కమిటీ చెర్మన్ శ్రీనివాసులునాయుడు, మధుసూదన్ రాయల్, మోహన్‌నాయుడు, సుబ్రమణ్యంరాజు, నాగరాజ, శివకుమార్, రాధాకృష్ణంనాయిడు, రఘుపతినాయుడు, వెంకటేష్, దాము పాల్గొన్నారు.



## తిరుమల మొదటి ఘాట్ రోడ్లో బస్సు కిందకు దూసుకెళ్లిన ద్విచక్ర వాహనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో ఆర్టీసీ బస్సు కిందకు ద్విచక్ర వాహనం దూసుకెళ్లిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లోని 41వ మలుపు వద్ద ఆర్టీసీ బస్సు కిందకు బుల్లెట్ వాహనం దూసుకెల్లడంతో వాహనం నుజునుజ్జయింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడి కాలుకు తీవ్ర గాయమైంది. దీంతో అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.





## వైసీపీ నేతకు ఘన నివాళ్లు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముమ్మారెడ్డి గుంట పంచాయతీకి చెందిన వైసీపీ నేత మట్టిపాటి చెంగయ్య శనివారం గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆదివారం ఆయన పార్థివదేహానికి అంత్యక్రియలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యులు తెలియచేయడంతో సమాచారం అందుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ముమ్మారెడ్డి గుంట గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీమండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, వైసీపీ మండలఉపాధ్యక్షులు చుట్టు గురవయ్య, వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎల్లు మోహన్,మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్రనాయుడు, మండల బీసీసెల్ అధ్యక్షులు గంజి దయా కృష్ణ యాదవ్, నాయకులు కరుణం రఘు నాయుడు, బండి బాలు, కన్నలి బాలాజీ, అట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరనున్న ఎంపీటీసీ, సర్పంచ్‌లు

**వాకాడు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం వాకాడులోని షాదీ మంజల్‌లో సోమవారం కొండూరు గ్రామానికి చెందిన దుగ్గరాజ పట్నం ఎంపీటీసీ సన్నారెడ్డి శైలజ రెడ్డి, గ్రామ సర్పంచ్ వైలంగారి శ్రావణిలు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ చేతులమీదుగా పసుపుజెండా కప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ఆదివారం స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈమేరకు దుగ్గరాజ పట్నం వైకాపా ఎంపీటీసీ సన్నారెడ్డి శైలజా రెడ్డి భర్త వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వైలెన్‌గారి శ్రావణి భర్త వైకాపా సీనియర్ నాయకుడు మహేంద్ర వీరితోపాటు తీరప్రాంత గ్రామాల పంచాయతీనాయకులు, వందలాది మంది కార్యకర్తలు, ప్రజలు, పసుపు జెండా కప్పుకుంటున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత, ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని టిడిపి పార్టీ బలోపేతానికి అనుకున్నంత ఎక్కువగా పార్టీ బలపడిందని రానున్న పంచాయితీ ఎంపీటీసీ సంస్థ గత ఎన్నికల్లో టిడిపి ఎంపీపీ, పంచాయతీ సర్పంచ్‌లను కైవసం చేసుకోవడం జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. వాకాడులో షాదిమంజల్‌లో జరగనున్న వైకాపా వలసలుపార్టీ కండువా కప్పుకుంటున్న సందర్భంగా ఘనంగా జరుగుతుందన్నారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరుగుతుందన్నారు.





## వైసీపీ నేత మహమూద్‌కి సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా ప్రచార విభాగం కార్యదర్శిగా మహమూద్ ఆజాద్ నూతనంగా పదవి చేపట్టిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మహమూద్ ఆజాద్‌ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.జుమ్షేషు, ఎక్స్ కౌన్సిలర్ మహబూబ్ బాషా, షేక్‌గౌస్ బాషా, షేక్‌అస్లాం, ఎండీ. ఫిరోజ్, షేక్. సాదిక్‌బాషా, సుధీర్, సాయి, పాల్గొన్నారు.

## ఇరంగారి పల్లిలో జల్లికట్టు

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇరంగారిపల్లిలో పశువుల పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పశువుల పండ గను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. పశువుల పండగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దులను లొంగదీసేందుకు ప్రజలు ఉత్సాహంగా ప్రయత్నించారు. కొమ్ము లకు పలకలతో పశువులు పరుగులు తీయగా ఆ పలకలను చేజిక్కించుకునేందుకు యువత పోటీపడింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



## వెంకటరెడ్డికి నివాళులర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రంలోని బన్నరి అమ్మన్ షుగర్స్ లిమిటెడ్ మాజీ వైస్ ఛైర్మన్ వలసారెడ్డి వెంకట రెడ్డి ఆకస్మికంగా మరణించడం సమాజానికి తీరనిలోటని రాష్ట్ర వైఎస్ఆర్ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్న గొట్టిగల్లు మండలం రంగన్నగారి గడ్డకు చెందిన వలసారెడ్డి వెంకట రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## రెడ్డివారి గురవారెడ్డికి ప్రకాశ్ నాయుడు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర పార్టీ అధికారప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డిని పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి శ్రీకాళహస్తిస్వామి అమ్మ వారి కలంకారి చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్ష లు అందజేశారు. రామచంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## గురుభక్తిని చాటిన శిష్య బృందం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాలుగు దశాబ్దాల క్రితం తమకు విద్యను అందించి తమ ఉన్నతికి బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి తమ గురుతర భక్తినిచాటుకున్నారు. తిరుమల ఎస్వీ హైస్కూ ల్లో 1978-79 పదవ తరగతి విద్యార్థులు ప్రస్తుతం దేశ విదేశాలలో ఉన్నత కొలువులలో రాణించి పదవీ విరమణ పొందిన సుమారు 65మంది పూర్వ విద్యార్థులు ఆదివారం ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్లో గురుసన్మానం కార్యక్రమన్ని చేపట్టారు. తమకు విద్యను బోధించి క్రమశిక్షణతో తీర్చి దిద్ది తమ ఉజ్వల భవితకు పునాది వేసిన సారకాయల క్రిష్టారెడ్డి, విశ్వనాథరెడ్డి, సిద్దమ నాయుడు, నాగమణి, రామచంద్రారెడ్డిఓ, ఏకాంబరం వంటి 11మంది గురువులను జ్ఞాపికలు, శాలువలతో సత్కరించి వారికి పాదాభి వందనం చేసి గురువుల ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.బ్రహ్మానందరాజు చంద్రశేఖర్, వెంకటరమణారెడ్డి, తిరుమలచంద్ర, వెంకట సుబ్రమ ణ్యం, నీరజ, రాజేశ్వరి, శాంతి, ఎం.శీను, హేమంత్‌కుమార్, దేవేంద్రకుమార్ పాల్గొన్నారు.



## షేక్ నూర్జహాన్ మృతికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులు

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్సీపీ నాయకులు పటాన్ అక్బర్ మేనత్త షేక్ నూర్జహాన్ ఆదివారం ఆకస్మికంగా మృతిచెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడకు వెళ్లి ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పా రు. నూర్జహాన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపీ మండల అధ్యక్షులు సింహాల మోహన్, వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి :ఎంఈఓ బాబ్జి

**పాకాల, మేజర్‌న్యూస్:** 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు.ఆయన ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామల చెరువు నందు అమలు అవుతున్న 100 రోజుల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించి 100శాతం పాస్ అయ్యేటట్లు చూడాలన్నారు. పాఠశాలో ప్రతి ఉపాధ్యాయుడు 5 మంది విద్యార్థులను దత్తత తీసుకొని వారు ఉత్తమ మార్కులతో పాస్ అయేటట్లు చూడాలన్నారు. సాయంత్రం వేళల్లో విద్యార్థుల ఇంటికి వెళ్లి వారు చదువుతున్నారో లేదో అని తనిఖీ చేయాలన్నారు. పబ్లిక్ పరీక్షలు ఇంకా నెల సమయం ఉంది కావున ఈ నెల సమయం విద్యార్థుల మీద దృష్టి సారించి అందరూ పాస్ అయ్యేటట్లు చూడాలన్నారు. రేపటి నుండి జరిగే 10 వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు బాగా నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునాథ్, గోవిందయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## బీసీ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈ నెల ఫిబ్రవరి 22వ తేదీన విజయవాడలో జరగనున్న బీసీ సింహగర్జన మహాసభకు ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద ఆదివారం సింహగర్జన పోస్టర్లను



నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ బీసీల సింహగర్జనలో బీసీరక్షణ చట్టం అమలు, రాజధాని ప్రాంతంలో బీసీలకు వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు, బీసీ కులాల కార్పొరేషన్ల కు తగిన నిధుల మంజూరు, సమగ్ర కులగణన, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు సాధించే దిశగా నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర్ నాగేశ్వరరావు, రాయలసీమ అధ్యక్షులు విజయ ఉత్తరాది, చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్, ఎస్వీయూ విద్యార్థులు, బీసీవై పార్టీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు తంబళ్లపల్లి సురేష్, తిరుపతి జిల్లా నాయకులు విక్రమ్ పాల్గొన్నారు.

## పది పబ్లిక్ పరీక్షల షెడ్యూల్లో స్వల్ప మార్పు

### ఇంగ్లీషు పరీక్ష మార్చి 21కి మార్పు : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పది పబ్లిక్ పరీక్షల షెడ్యూల్లో స్వల్ప మార్పు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎం కుమార్ తెలిపారు. రంజాన్ పండుగ మార్చి 20న సెలవు కావడంతో ఆరోజు జరగాల్సిన ఇంగ్లీష్ పరీక్షను మార్చి 21వ తేదీకి మారుస్తూ విద్యాశాఖ పరీక్షల షెడ్యూల్లో స్వల్ప మార్పులు చేసిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన పరీక్షలు గతంలో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని తెలియజేశారు.

**సవరించిన కొత్త పరీక్షల షెడ్యూలు...** మార్చి 16: ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21: ఇంగ్లీష్ (మారిన తేదీ), మార్చి 23: గణితం, మార్చి 25: ఫిజికల్ సైన్స్, మార్చి 28: బయోలాజికల్ సైన్స్, మార్చి 30: సోషల్ స్టడీస్, మార్చి 31: ఓఎస్-ఎస్‌సీ పేపర్-1, ఏప్రిల్ 01: ఓఎస్ఎస్‌సీ పేపర్-2, వృత్తి విద్యా కోర్సులు.

అన్ని పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని, ఇంగ్లీష్ పరీక్ష మినహా మిగతా పరీక్షల్లో తేదీలు ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

## విజయ ప్రతాప్‌కు సన్మానం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో ఆదివారం బీసీ సంఘాలు బహుజన సంఘాలు ప్రజా సంఘాల నాయకులు సభ్యు లు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నికైన విజయ ప్రతాప్‌ను సన్మానించారు. విజయప్రతాప్ మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, నా విధి నిర్వహణలో నేను ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాలకు, ఉద్యోగస్తులకు, ప్రజా సంఘా లలో సమస్యలు ఏవైనా వస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల అధ్యక్షులు తిమ్మిరెడ్డిపల్లి కృష్ణమూర్తి ,బహుజన సంఘాల అధ్యక్షుడు గంగరాజు, ఆర్మీ ఆర్పిఎఫ్ విజయకుమార్, ఎస్ చిట్టెమ్మ, ప్రతిభ బహుజన సంఘ అధ్యక్షురాలు, శ్రీలక్ష్మి, శ్రీదేవి, శ్రీనివాసులు, రమణ, నాగరాజా, ఉగ్రాణం ప్రకాశ, ముని రామయ్య, బాబు,రఘుపతి రాజు, రాజేంద్ర, కామేశ్వర దొర స్వామి, ప్రకాశ, గంగరాజు పాల్గొన్నారు.



## కల్తీ నెయ్యి సూత్రధారులు జగన్, సుబ్బా రెడ్డి

### తెలుగుదేశం నేతలు డా.యం.ఉమేష్ రావు, కోట చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా హిందువులంతా పవిత్రంగా స్వీకరించే శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదాన్ని రసా యనాలు మిశ్రమంతో తయారు చేసిన కల్తీ నెయ్యిని ఉపయోగించడం వెనుక అసలు సూత్రధారులు మాజీ సియం జగన్ రెడ్డి, అతని బాబాయ్ వైవి సుబ్బారెడ్డి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు. నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్‌మీడియాకన్వీనర్ కోట చంద్ర శేఖర్‌లు ఆరోపించారు. తిరుమల లడ్డూని రసాయనాల లడ్డూగా మార్చింది నిజమే అని జగన్ బాబాయ్, నాటి టీటీడీ మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడని, ఆ లడ్డూలో ఏయే రసా యనాలు కలిసాయి అన్నది సీబీఐ, సిట్‌ల దర్యాప్తు నివేదిక స్పష్టంగా చెప్పినప్పటికీ జగన్‌కో జనాన్ని మోసం చేయడానికి కథలు చెబుతూనే ఉన్నారని ఆరోపించారు. 2019-24 మధ్యకాలంలో ఐదేళ్లపాటు తిరుమల వెంకన్న ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని సుప్రీంకోర్టు వేసిన సిట్ నిర్ధారించడంతో దేశమంతా హిందువులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, హిందూ మతంపై కక్షతో జగన్ రెడ్డి, అతని బృందం శ్రీవారి సన్నిధిలో పాల్పడిన మహా పాపాలను జాతీయ మీడియా పుంఖాను పుంఖాలుగా కథనాలు ప్రసారం చేస్తున్నా కూడా కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసి బుకాయించడానికి సిగ్గు లేదా అని నిలదీశారు. 2022వ సంవత్సరంలోనే లడ్డూ తయారీలో జరిగిన కల్తీపై సిట్‌రిపోర్ట్ ఇచ్చినా, జగన్ ప్రభుత్వం ఆ రిపోర్ట్‌పై చర్య లు తీసుకోకుండా, దాన్ని తొక్కి పెట్టి, లడ్డూ కల్తీని కొనసాగించి మహా అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కల్తీ లడ్డూలే అయోధ్యకి కూడా పంపించి మహా పాపం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంటు బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి, ప్రభాకర్ పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ కల్యాణ వేంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : ఈవో ఎం. రవిచంద్ర



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం 8.15 నుండి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.15 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

**బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు :**

ఈవో శ్రీ ఎం. రవిచంద్ర శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ, ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 12న గరుడసేవ, ఫిబ్రవరి 13న స్వర్ణరథోత్సవం, ఫిబ్రవరి 15న రథోత్సవం, ఫిబ్రవరి 16న చక్రస్నానం జరుగనున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు భక్తుల రద్దీ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈవో వి. వీరబ్రహ్మం సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, ఆలయ ప్రత్యేకాధికారి సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, శ్రీ ధన శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రికి ముస్తాబు





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అవుతున్నది. ఫిబ్రవరి 10 వతేదీ నుండి ఫిబ్రవరి 23 వతేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో టి బాపిరెడ్డి. చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ లు ఏర్పాట్లు ప్రతినిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉన్నారు. దేవస్థానం ప్రాంగణమంతా రంగులు, తోరణాలు, డెకరేషన్లు, ముగ్గులు లతో అలంకరణలు చేస్తున్నారు.

## శ్రీ పల్లికొండేశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి ప్రపత్తులతో ధ్వజారోహణం



**బియన్‌కండ్రిగ, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లి లో ప్రసిద్ధి చెందిన ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో కొలువుదీరిన స్వయంభూ శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ మరగదాంబిగ అమ్మవారికి, శ్రీ దాంపత్య దక్షిణ మూర్తికి, శ్రీ సర్వమంగళ దేవి సమేత పల్లికొండేశ్వర స్వామి వారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి సుందరాంగంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోత్సరణలు, మంగళవాయిద్యాలు, బాణా సంచ శబ్దాల నడుమ స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ డి పద్మనాభ రాజు, ఆలయ ఈఓ లత, ట్రస్టు బోర్డు సభ్యులు పర్యవేక్షించారు.

# శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి పూర్తిగా సహకారమందిస్తాం..

### - అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**తిరుపతి, మేజర్ న్యూస్ :** శ్రీ తాతయ్య గుంట ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు. ఆదివారం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని మాధవ్ దర్శించుకున్నారు. మాధవ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, వరప్రసాద్ ఆ పార్టీ నాయకులతో కలిసి గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం వద్ద చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు ఆలయ పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. మాధవ్ తో పాటు ఆ పార్టీ నాయకులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లను చైర్మన్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం వారికి అమ్మవారి శాలువాతో సత్కరించి పసుపు, కుంకుమ తీర్థ ప్రసాదాలను ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు లు అందజేశారు.



# నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 9 న సోమవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, వివిధ ప్రభుత్వ శాఖల సెక్రటరీ లతో సమీక్ష సందర్భంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు వారి కార్యాలయం నుండి వర్చువల్ గా పాల్గొంటున్న సందర్భంగా జిల్లాలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమంను రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10.30 గం.ల నుండి జరిగే ఈ సమీక్షకు జిల్లా స్థాయిలో సచివాలయం నుండి కలెక్టర్, ఎస్ పి, ఇతర జిల్లా స్థాయి అధికారులు, డివిజనల్ స్థాయి లో ఆర్ డి ఓ ల కార్యాలయం నుండి డి ఎల్ డి ఓ, డి ఎల్ పి ఓ, ఇతర డివిజనల్ స్థాయి అధికారులు, మండల, మున్సిపల్ స్థాయిలో తహశీల్దార్, ఎం పి డి ఓ ల ఆధ్వర్యంలో ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది కూడా తమ కార్యాలయం నుండి పాల్గొంటారన్నారు. సమీక్షకు వర్చువల్ గా హాజరై ముఖ్యమంత్రి సూచనలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ/వార్డు సచివాలయం స్థాయి వరకు సిబ్బంది సమీక్షకు హాజరవుతున్న కారణంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు పరచడం జరిగిందని, ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నేడు 'డయల్ యువర్ సిఎండి'

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 10: 00 గం॥ల నుంచి మధ్యాహ్నం 12:30 గం॥ ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగ దారులు మొబైల్ నంబరు: 897771 6661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

# 800 వందల కోళ్లు మృతి..?

**-మృతి చెందిన కోళ్లపై.. పరిశోధన చేస్తున్న యూనివర్సిటీ వైద్య సిబ్బంది**

**-బోరుమంటున్న పౌల్ట్రీ యజమాని**



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆర్కేవీబీపేట గ్రామానికి చెందిన ఎం.గోపి కొన్ని సంవత్సరాలుగా కోళ్లఫారం నిర్వహిస్తున్నారు. అయితే గత రెండు రోజులుగా వరుసగా 800 వందల కోళ్లకు పైగా మృత్యువాత పడటంతో బాదితుడు పశు వైద్యాధికారులకు సమాచారం అందించారు. దీంతో పౌల్ట్రీ వద్దకు చేరుకున్న వైద్యాధికారులు మృతి చెందిన కోళ్ల కళేబారాను శవపరీక్ష నిర్వహించడానికి తిరుపతి వెటర్నటీ కళాశాలకు తరలించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ మృతి చెందిన కోళ్లను శవ పరీక్ష నిర్వహించడంతో లింఫాయిడ్ లెకొసిస్ వ్యాధిగా నిర్ధారణ అయ్యిందన్నారు. అదే విదంగా బర్డ్వాదల వ్యాధి నిర్ధారణ కోసం నమూనాలను బోఫాల్ ల్యాబ్ కు పంపడం జరిగిందని వెల్లండించారు. సుమారు వందల కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృతి చెందిందని దీని వల్ల లక్ష్యల్లో నష్టపోయానని బాధితుడు గోపి ఆరోపించారు. ఇలాంటి సంఘటన గతంలో ఎన్నడూ చవి చూడలేదన్నారు. వారి వెంట వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోవిందయ్య, సహాయ సంచాలకులు డాక్టర్ వాసు, డాక్టర్ హేమకుమార్, డాక్టర్ యషితప్రియా పలువురు ఉన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# చిత్తూరులో ఏనుగుల హల్‌చల్

- భయాందోళనలో ప్రజలు
- ఆదివారం సాయంత్రం వరకు కట్టు కదలని ఏనుగులు
- విఫల ప్రయత్నం చేస్తున్న అటవీ శాఖ, పోలీసు శాఖ సిబ్బంది







**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరులో జంట ఏనుగుల హల్చల్ చేశాయి, ఆదివారం ఉదయం చిత్తూరు నగరం లోని మంగసముద్రం సమీపం లోని బుడమాల చెరువు వద్ద స్థానికులకు కనిపించాయి. ఏనుగులు చిత్తూరు పరిసర ప్రాంతాల్లోకి వచ్చాయన్న సమాచారం నగరంలో వ్యాపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు ఆదివారం ఉదయం 4:30 గంటల నుంచి మంగసముద్రం, పరిసర ప్రాంతాలు సంచరించిన ఏనుగులు, నగర ప్రజలు భయాందోళనలతో సమాచారం ఇవ్వడంతో బుడ్డ మాల చెరువు వద్దకు చేరుకున్న అటవీ శాఖ పోలీస్ శాఖ అధికారులు, సమీప ప్రాంతాల్లోని ప్రజలతో పాటు చిత్తూరు నగర వాసులను అలర్ట్ చేశారు. ఏనుగులను చూసేందుకు చిత్తూరు నగరం నుండి పెద్ద ఎత్తున జనం వస్తుండడంతో ఏనుగులను ఇబ్బంది చేసే సమీప ప్రాంతాల్లోకి అలజడి సృష్టించే అవకాశాలు ఉన్నందున అటువైపుగా ప్రజలను అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మగ జంట ఏనుగులు బుడమాల చెరువు సమీపంలోనే ఉండేలా అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జనావాసాల్లోకి వస్తే పరిస్థితి మరింత విషమంగా మారుతుందని ఏనుగులను బయటకు రానివ్వకుండా తగిన చర్యలు చేపట్టారు. ఆదివారం రాత్రి వరకు ఉంచితే రాత్రి సమయాల్లో ఏనుగులు స్థలం మార్చే అవకాశం ఉంటుందని అటవీశాఖ అధికారులు భావిస్తున్నారు. జనసంచారం తక్కువ ఉన్న సమయంలో జంట మగ ఏనుగులను సమీపంలోని అటువైపు ప్రాంతాల్లోకి పంపేందుకు ఉన్న అవకాశాలను అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. అవసరమైతే పలమనేరు నుండి శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను తీసుకొచ్చే ప్రయత్నాలు చేపట్టారు. చిత్తూరు నగరం అత్యంత సమీపంలోకి జంట ఏనుగులు తమిళనాడు రాష్ట్రం నుండి గుడిపాల నుంచి కార్వేటి నగరం మీదుగా మైన గుండ్లపల్లి నుండి చిత్తూరు నగరంలోకి ప్రవేశించినట్లు అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం చోటు చేసుకోకుండా అటవీ శాఖ పోలీస్ శాఖ జంట ఏనుగులను ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని జనసంచారంలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి సుబ్బరాజు, వెస్ట్ ఫారెస్ట్ రేంజర్ పట్టాభి, టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య తెలిపారు. చిత్తూరు నగరంలోకి ఏనుగుల ప్రవేశించాయన్న వార్త తెలియగానే అటవీ శాఖ పోలీస్ శాఖ అప్రమత్తం కావడం జరిగిందని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏనుగులకు ఎదురుపడడం, అడ్డగించడంతోపాటు వాటిని ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడరాదని ప్రజలకు సూచించారు. పెద్ద శబ్దాలు చేయడం టపాకాయల పేడతడం వంటి వి చేయరాదన్నారు. సహజంగా రాత్రి సమయాల్లో ఏనుగులు సంచరిస్తాయని స్థలాన్ని మారుస్తాయని ఆదివారం రాత్రి చిత్తూరు నగరానికి వచ్చిన జంట ఏనుగులను సమీపంలోని అటవీ ప్రాంతాల్లోకి పంపే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఏనుగుల సంచారం గుడిపాల జీడి నెల్లూరు, పలమనేరు, బంగారు పాళ్యం, ఐరాల, తవణంపల్లి ప్రాంతాల్లో సంచరిస్తుంద్రాయి రెండు లక్షల పైగా జనాభా ఉన్న చిత్తూరు నగరం అత్యంత సమీపంలోకి రావడం ఇదే మొదటిసారి అంటున్నారు. స్థానికులు నగర వాసులు ఏమైనాప్పటికీ జనాలు వైపు ఏనుగులు రాకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏనుగుల సంరక్షణ విషయంలో అటవీశాఖ తగిన చర్యలు తీసుకోవాలంటున్నారు. సంతపేట మంగసముద్రం,ఓబనపల్లి, లెనిన్ నగర్ కాలనీ తిమ్మసముద్రం వాసులతోపాటు నగ రవాసులను గజరాజులు వస్తున్నాయన్న సమాచారం భయాందోళనకు గురిచేసింది.

# 15 వ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**సూళ్లూరుపేట :రూరల్, మేజర్, న్యూస్** భారతదేశంలో ఈ నెల 12వ తేదీ జరగబోవు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సూళ్లూరుపేట పెన్షనర్ల భవనము నందు సిఐటియు, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నష్టాలలో నడుస్తుంది అనే పేరుతో అది తక్కువ ధరలకు ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నదని, మరోవైపు కార్మిక చట్టాలను ఒక్కొక్కటిగా బలహీన పరుస్తూ ఏకంగా వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల గొంతు కోస్తుందని, కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి మరెన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడులుగా కుదించి కార్మికుల ఉన్న అనేక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, కార్మికుల శ్రేయస్ కోసమే ఈ లేబర్ కోడ్లను తీసుకువచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తుందని తెలిపారు. భారతదేశంలో లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధించాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ప్రకటించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించి అదనపు పనికి వేతనం చెల్లించాలని అన్నారు ఈ. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు, సిఐటియు అధ్యక్షులు సి చంద్రశేఖర్, ఏఐటియుసి నాయకులు బాలు, ఆనంద్, శ్రీనివాసులు, సిఐటియు నాయకులు లక్ష్మయ్య, సుధాకర్ రావు, వామపక్షాల నాయకులు సి సుధాకర్ రెడ్డి, ఎం పార్థసారథి, పద్మనాభయ్య, సాంబశివయ్య వివిధ రంగాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధకశాఖ రాపిడ్ టీం ఏర్పాటు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ అధికారులు ఆధ్వర్యంలో రాపిడ్ టీం ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లోని కార్వేటినగరం మండలంలో కోళ్ల మరణాలు సంభవించిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించి పశుసంవర్ధక శాఖను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్వేటినగరం మండలంలోని ఆర్కే పేట పరిసర ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా, డిపిఓ, డిఎంహెచ్వో, పశు సంవర్ధక శాఖ జేడీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక విచారణను పూర్తి చేయాలని,వ్యాధి నిర్ధారణ కోసం సేకరించిన నమూనాలను ఉన్నత స్థాయి పరీక్షల నిమిత్తం మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లోని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్' కు పంపడం జరిగింది. ఈ నివేదికలు రావాల్సి ఉంది. నివేదిక వచ్చే వరకు ప్రజలు ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు రైతులకు ప్రజలకు, బయో–సెక్యూరిటీ: పౌల్ట్రీ ఫారమ్ నిర్వాహకులు బయో–సెక్యూరిటీ నిబంధనలను కఠినంగా పాటించాలని, ఫారమ్ లోపలికి బయటి వ్యక్తులను లేదా వాహనాలను అనుమతించవద్దని, కోళ్లలో అసాధారణ మరణాలు సంభవించినా లేదా శ్వాసకోస ఇబ్బందులు గురక, ముక్కు వెంట నీరు కారడం గమనించినా వెంటనే పశువైద్యులకు సమాచారం అందించాలని, వండిన చికెన్ గుడ్లు తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదు, అయితే వీటిని 70శీసి కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. –మరి ఏ ఇతర సమాచారం కొరకు లేదా అనుమానిత మరణాల నివేదిక కోసం ఈ క్రింది అధికారులను సంప్రదించవలసినదిగా సూచించారు. డాక్టర్ హేమకుమార్: 9959763573 డాక్టర్. కృష్ణ: 9390318814, పౌల్ట్రీ రంగాన్ని కాపాడుకోవడానికి ప్రజారోగ్య దృష్ట్యా ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించవలసిందిగా జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటన లో తెలియజేశారు.

## మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట,మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం చెన్నై లోని లీల ప్యాలెస్ హోటల్ లో జరిగిన వైయస్ సునీల్ రెడ్డి కుమారుడు సాహిల్ వివాహ వేడుకల్లో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేట్ సంజీవయ్య జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో సినీ డైరెక్టర్ తమన్





**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఆదివారం మ్యూజిక్ డైరెక్టర్ తమన్, శ్రీకృష్ణ, సింగర్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనంనకు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరంకు విశేష స్పందన



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని బి.ఆర్.డి మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రిలో ఆదివారం నిర్వ హించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఈ శిబిరం లో నోవా పెర్టిలిటి సెంటర్ డా. లా వణ్య, బి. ఆర్. డి ఆసుపత్రి సీని యర్ గైనకాలజిస్ట్ డా..హరిత మం డవ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత సంతాన సాపల్యత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 63 మందికి పైగా పాల్గొనగా అందులో 20 మందికి ఐవిఎఫ్ చికిత్స కోసం ఎంపిక చేశారని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన సంతాన సాపల్యత వైద్య శిబిరంలో 800 మందికి పైగా వచ్చారని, 500 మందికి పైగా జంటలు సత్ఫలితాలను అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంపై జగన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలి..

## జనసేన ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ..ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి, మేజర్ న్యూస్ :** శ్రీవారి నైవేద్యంలో వినియోగించే నెయ్యిలో కల్తీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండ్ కో సమాధానం చెప్పాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గోవింద మాల ధరించి శాంతియుత నిరసన ర్యాలీ చేశారు. ఈ శాంతియుత ర్యాలీ హరే రామ హరే కృష్ణ ఆలయం వద్ద నుండి అలిపిరి శ్రీవారి పాదాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీవారి నైవేద్య నెయ్యిలో కల్తీ జరిగిందన్న విషయం సిట్ దర్యాప్తులో తేలిందని, కానీ వైసీపీ నాయకులు జరగలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి నీ కల్తికి పాల్పడిన వైఎస్ఆర్సిపి నాయకులకు శిక్షపడేలా చూడాలని వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు చెప్పారు. కొవ్వుతో చేసిన రసాయనాలు తో నెయ్యి చేసి క్లీన్ చిట్ పేరు తగిలించి అని అబద్ధాల ను ప్రచారం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని కోరినట్లు పేర్కొన్నారు. కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్ డిడిబి నిర్ధారించిందన్నారు. అలాగే సిట్ కూడా ఛార్జ్ షీట్ లోని 35,36 పేజీల్లో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారించిందని ఆయన చెప్పారు. పాలు, పెరుగు, వెన్న వాడకుండా కేవలం రసాయనాలతో నెయ్యి చేశారని ఆయన ఆరోపించారు. అనంతరం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రసాయనాల్లో వాడిన మోనోగ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కిరోటిన్, పామ్ కెర్నల్ ను జంతువుల కొవ్వు ను రెండు వందల నుంచి రెండు వందల యాభై సెంటిగ్రేడ్ హీట్ లో కరిగిస్తే తయారయ్యేవని ఆయన వివరించారు. ఇంత స్పష్టంగా కల్తీ నెయ్యి లో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుదాడి చేయడం వారి అవివేకమని ఆయన విమర్శించారు. ఒకపక్క వైవీ సుబ్బారెడ్డి నెయ్యిలో కల్తీ జరిగిందని చెబితే లడ్డూ ప్రసాదాలను కల్తీ చేసిన మనకు భగవంతుడు ఎటువంటి శిక్ష వేశాడో అని మాజీ మంత్రులు రోజా, జోగి రమేష్ లు మాట్లాడుకోవడం భగవంతుడే వారి చేత నిజం చెప్పించారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో ఉండే జగన్మోహన్ రెడ్డికి ముడుపులు చెల్లించేందుకు కరుణాకర్ రెడ్డి వేసిన ప్లాన్ మేరకే నెయ్యి టెండర్ నిబంధనలు మార్చి కల్తీ నెయ్యి కి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. దీనితో భక్తుల సొమ్ము రెండు వందల యాభై కోట్లు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. హవాలా ద్వారా 25 కోట్లు చేతులు మారిందని ఆయన తెలిపారు. కానీ కరుణాకర్ రెడ్డి మాత్రం నెయ్యి కల్తీ జరగలేదని అందులో జంతువుల కొవ్వు కలవలేదని అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆయన చెప్పారు. నెయ్యి కల్తీ జరగలేదని కరుణాకర్ రెడ్డి శ్రీవారి పాదాల చెంత ప్రమాణం చేయాలని ఆయన సవాల్ చేశారు. కాగా చట్టపరంగా కల్తీ నెయ్యి దందా కు పాల్పడిన వారందరికీ శిక్ష పడటం ఖాయమని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని లేకుంటే వేంకటేశ్వర స్వామి పెద్ద శిక్ష వేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ శాంతియుత ర్యాలీలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి,రుయా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మెంబర్ భునపల్లి మున స్వామి, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, పొన్నాల చంద్ర, ఆదం సుధాకర్ రెడ్డి,వరికుంట్ల నారాయణ, జనసేన పార్టీ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేతలు ఆవుల పార్టీ బుజ్జి బాబు, సిబ్యాల సుధాకర్, తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సహదేవ జయకుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ 'స్పెషల్ ఫోకస్'..

**టిడ్కో గృహాల వద్ద మెరుస్తున్న పరిసరాలు**
**-స్వచ్ఛ నాయుడుపేట దిశగా అడుగులు**
**-కమిషనర్ ఫజులుల్లా పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్**
**-టిడ్కో గృహాల వద్ద ముమ్మరంగా శానిటేషన్ పనులు**
**-క్షేత్రస్థాయిలో కమిషనర్ ఫజులుల్లా పర్యవేక్షణ!**



**లినాయుడుపేట,మేజర్ న్యూస్** సమస్యల పరిష్కారమే ధ్యేయంగా.. టిడ్కో గృహాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, నిలిచిన మురుగు నీరు ప్రజలకు ఇబ్బందిగా మారిన తరుణంలో, కమిషనర్ ఫజులుల్లా స్వయంగా రంగంలోకి దిగారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా బిరద వాడ టిడ్కో గృహ సముదాయాల వద్ద పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్ ఎస్.కె. ఫజులుల్లాఆదేశాలతో ఆదివారం'స్పెషల్ శానిటేషన్ వర్క్' (ప్రత్యేక పారిశుధ్య పనులు) వేగవంతం చేశారు.సమస్యల పరిష్కారమే ధ్యేయంగా.. టిడ్కో గృహాల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, నిలిచిన మురుగునీరు ప్రజలకు ఇబ్బందిగా మారిన తరుణంలో, కమిషనర్ ఫజులుల్లా స్వయంగా రంగంలోకి దిగారు. కేవలం ఆదేశాలు ఇచ్చి ఊరుకోకుండా, క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్మికులతో కలిసి పర్యవేక్షించడమే కాకుండా, ఎక్కడా అపరిశుభ్రత అన్న మాట వినిపించకూడదని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పేరుకుపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను మున్సిపల్ వాహనాల ద్వారా తక్షణమే తరలిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని కమిషనర్ ఈ సందర్భంగా నివాసితులకు విజ్ఞప్తి చేశారు.

**క్షేత్రస్థాయిలో కమిషనర్ పర్యవేక్షణ**

కమిషనర్ ఫజులుల్లా స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తున్నారు. గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్తను తొలగించడమే కాకుండా, మురుగు కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. "ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా చెత్తను రోడ్లపై వేయకూడదని, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకే అందించాలని" ఆయన విజ్ఞప్తి చేశారు. టిడ్కో గృహాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**ప్రజల హర్షం**

మున్సిపల్ కమిషనర్ చొరవతో టిడ్కో గృహాల వద్ద పారిశుధ్య పనులు వేగవంతం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందుస్తుగా ఇటువంటి చర్యలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



## బిజెపి కార్యకర్తలు సమాజంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

### రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

**తిరుపతి, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రజలకు నిత్యం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కోరారు. ఆదివారం కచాపి ఆడిటోరియంలో కమల వికాసం బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన తిరుమల వెంకన్న స్వామి సన్నిధానంలో చేసిన అవినీతి దేవుడి కల్తీ లడ్డు వ్యవహారంలో భక్తుల మనోభావాలను కించపరిచేలా గత ప్రభుత్వంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు వాటిని చూస్తూ దేవుడు ఉపేక్షించడు ఇప్పటికే దాదాపు ఆయన కోపానికి చాలామంది వారి జీవితాల్లో చూడని చేదు అనుభవాలను ఎదుర్కొన్నారు కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా ఎంతమంది అయితే ఉన్నారో వారందరూ కూడా శిక్షార్సలో అవుతారు ఈరోజు ఎంతోమంది ని శిక్షించబడినారు దేవుడి జోలికి ఎవరు వచ్చినా బిజెపి చూస్తూ ఉండదు. బిజెపి హిందూ దేవాలయాల పరిరక్షణకై ఎప్పుడు నిరంతరము పోరాటం చేస్తూనే ఉంటుంది. బిజెపి కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్ని కాదు సమాజంలో జరుగుతున్న సేవా కార్యక్రమంలోనూ పాల్గొనాలి. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా సామంచి శ్రీనివాస్ బాధ్యతలు తీసుకున్న ఈ సంవత్సర కాలంలో తిరుపతిలో అనేక కార్యక్రమాలకు నేను వచ్చాను కార్యక్రమాలు చాలా బాగా జరిగాయి రాబోయే రోజుల్లో బిజెపి బలపడుతుంది ఇంకా మరిన్ని కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజు మాజీ తిరుపతి పార్లమెంటు సభ్యులు వరప్రసాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు మిగిలిన వివిధ జిల్లాల బిజెపి అధ్యక్షులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీ

**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో శనివారం సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో బైక్ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీని సత్యవేడు నియోజకవర్గ సిపిఐ నాయకులు ఆంభాకం చినరాజ్ కార్మిక సంఘాల జెండా ఊపి ప్రారంభించారు. ఈ నిరసన ర్యాలీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుటనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమై పెట్రోల్ బంక్,నేతాజీ రోడ్డు,గాంధీ రోడ్డు,కాళహస్తి బస్టాండ్,అగ్రహారం చెక్ పోస్ట్ మీదుగా కొనసాగి గాంధీ విగ్రహం కూడలి వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆంభాకం చినరాజు మాట్లాడుతూ ఈరోజు సత్యవేడులో కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.



# కాణిపాకం ఆలయంలో పూజలు, ఆర్జిత సేవాకార్యక్రమాలు



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో ప్రతి రోజు వేకువ జాము నుంచే భక్తులు సౌకర్యార్థం వివిధరకాల పూజలు, ఆర్జిత సేవకార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు తెలిపారు. అందులో భాగంగా(1). వేకువజామున 4 గంటల నుంచి ఉచిత దర్శనం, 100 రూపాయలు శీఘ్ర దర్శనం, రూ.150 అతిశీఘ్ర దర్శనం, 500 రూపాయలు అశ్వరచన, 1000 రూపాయలు ప్రత్యేక అశ్వరచనం, ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11గంటల వరకు , సాయంత్రం 3నుంచి 4 గంటల వరకు అంతా రాలయం దర్శనం తదితర దర్శనభాగ్యం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించనున్నారు. వేకువజామున 4 గంటల నుంచి 5గంటల వరకు గోపూజ, సుప్రభాతసేవ, బిందె తీర్థం వంటి సేవలు నిర్వహించనున్నారు.

**నిజరూప దర్శనం:-** వేకువజామున 5గంటల నుంచి 5:30 గంటల వరకు ఉదయం 7 గంటల నుంచి 7.30 గంటల వరకు, 8:30 గంటల నుంచి 9గంటల వరకు, 10:30 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4:30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.

**పంచామృత అభిషేకం...** వేకువజామున 5:30 గంటల నుంచి 6గంటల వరకు ఉదయం 9 గంటల నుంచి 10గంటల వరకు, ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకునిర్వహించనున్నారు.

**సహస్రనామార్చన...** ఉదయం 6 గంటల నుంచి 6:30 గంట ల వరకు నిర్వహించను న్నారు. ఉదయం 6:30 గంటల నుంచి 7 గంటల వరకు మహా మంగళహారతి నిర్వహించనున్నారు.



పెంచల కిషోర్, ఆలయ ఈవో, డిప్యూటీ కలెక్టర్ కాణిపాకం దేవస్థానం

**పాలాభిషేకం:-** ఉదయం 7:30గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5:45 గంటల నుంచి 6:15 గంటల వరకు నిర్వహించనున్నారు.

**సర్వదర్శనం:-** ఉదయం 8గంటల నుంచి 8.30 గంటల వరకు, ఉదయం10గంటల నుంచి 11గంటల వరకు, మద్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, రాత్రి 6:30 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు నిర్వహించనున్నారు.


**సత్యప్రమాణాలు:-** సాయంత్రం 5 గంటల నుంచి 5 :15 గంటల వరకు నిర్వహించనున్నారు.(10). ఆలయ శుద్ధి కార్యక్రమం:- సాయంత్రం 5 :15 గంటల నుంచి 5:45 గంటలవరకు నిర్వహించనున్నారు.

**హారతులు:-** సాయంత్రం 6:15 గంటల నుంచి 6: 30 గంటల వరకు నిర్వహించనున్నారు.

**ఉంజల్ సేవ:-** రాత్రి 7గంటల నుంచి 7.30 గంటల వరకు ప్రధాన ఆలయంలో కళ్యాణ వేదిక వద్ద నిర్వహించనున్నారు.

**ఏకాంత సేవ:-** రాత్రి 9 గంటల నుంచి 9 30 గంటల వరకు ప్రధాన ఆలయంలో కళ్యాణ వేధిక వద్ద నిర్వహించను న్నారు.

**స్వామివారి కళ్యాణం** ప్రధాన ఆలయంలో కళ్యాణవేదిక వద్దఆలయ అర్చకులు స్వామివారి కళ్యాణం నిర్వహించను న్నారు.



వి.సురేంద్ర బాబు (మణినాయుడు), ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్, కాణిపాకం దేవస్థానం

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ ఆలయాలు అయిన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ దేవి పేరిందేవి సమేత శ్రీ వరదరాజు లు స్వామి వారి వంటి ఆలయాల్లో వేకువజామున నుంచి రాత్రి వరకు అభిషేకాలు, అలంకరణలు, నిత్యపూజలు, నిర్వహించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించనున్నారు.

**సుదర్శన హోమం:-** శ్రీ వరధరాజులు స్వామి వారి ఆలయంలో ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు సుదర్శన హోమం నిర్వహించనున్నారు.



**రాహుకేతు పూజలు, శ్రీ మణికంటేశ్వరుని స్వామివారి ప్రత్యేక అలంకరణ పూజలు**

శ్రీ మణికంటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రతి రోజు ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులచే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, నిర్వహించనున్నారు.

**రాహుకేతు పూజలు:-** శ్రీ మణికంటేశ్వర ఆలయంలో ఉన్న శ్రీ రాహుకేతు మండపంలో ప్రతి రోజు రహుకాలంలో రాహుకేతులకు శాస్త్రోక్తంగా ప్రత్యేక అలంకరణ చేసి, రాహుకేతు పూజలు నిర్వహిం చ నున్నారు. కావున పలువురు భక్తులు మరిన్ని వివరాలు కోసం దేవస్థానం ఆఫీషియల్ వెబ్ సైట్ లేదా 08573 - 281540 టెలిఫోన్ నెంబరును సంప్రదించాలని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు కోరారు.

# మలేషియాలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కోలా సోమశేఖర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మలేషియా ఆంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పుంగనూరు జనసేన నాయకులు, వి ఎస్ ఆర్ డెవలపర్స్ బెంగళూరు సంస్థ ప్రతినిధి కోలా సోమశేఖర్, ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే విజయ్ కుమార్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మలేషియా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.మలేషియా ఆంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చిన ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు కోలా సోమశేఖర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కోలా సోమశేఖర్ మాట్లాడుతూ మలేషియాలో ఉన్న తెలుగు వారు మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా పిలవడం చాలా సంతోషంగా ఉందని మలేషియా ఆంధ్ర అసోసియేషన్ సభ్యులకు కోలా సోమశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



# సేవే లక్ష్యంగా శ్రీకాళహస్తి హెల్పింగ్ హాండ్ ఎంఈఓ బాలయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో సేవే పరమార్థంగా ప్రతినెల ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసర సరుకులతో పాటు, వారికి జీవనాధారం కల్పించే విధంగా కార్యాచరణ చేపడుతున్న హెల్పింగ్ అండ్ సంస్థ 170 నెల సేవా కార్యక్రమాలను హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి మండలం ఎంఈఓ బాలయ్య పాల్గొని ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ బాషా మాట్లాడుతూ.. తను 170 నెలలుగా ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే లక్ష్యంతో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, మొదటి నెల పదిమందితో ప్రారంభించిన ఈ సేవా సంస్థ నేడు దినదినభివృద్ధి చెంది దాదాపు వందమందికి నిత్యసర్కులు అందజేసే విధంగా సంస్థ అభివృద్ధి చెంది, సేవా కార్యక్రమాలను అందజేస్తుందని, ఇంకను ఎక్కడైనా ప్రత్యేక ప్రతిభావంతులు పేదవారు ఉంటే తమకు తెలియజేసే వారికికూడా తమ సేవా కార్యక్రమాలు ద్వారా వారికి సహాయక చర్యలు చేపడతామని తెలియజేశారు. ముఖ్య అతిథి ఎంఈఓ బాలయ్య మాట్లాడుతూ..సేవే లక్ష్యంగా హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు ప్రతి ఒక్కరు హెల్పింగ్ హ్యాండ్స్ మునీర్ భాష ను ఆదర్శంగా తీసుకొని, పేదవారికి వారికి తమవంతు సహాయం చేయాలని కోరారు. తను కూడా ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి సంస్థ అనుమతినిస్తే తాను ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేదవారికి సహాయం చేస్తామని తెలియజేశారు ,ప్రార్థించే చేతుల కన్నా సహాయంచేసే చేతులు మిన్న అన్న సూత్రాన్ని నిజరూపంలో దాల్చి, ప్రజలకు సహాయక సహకారాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు అనే ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు..పెద్దమసీదు మతగురువు మౌలానా రైహన్, గరికిపాటి రమేష్, రాజేశ్వరరావు, హబీబ్, బాబా ఫరీద్, జాకీర్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ వార్షికోత్సవం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక తిరుమల బైపాస్ రోడ్డు లోని కేబీఆర్ ఫంక్షన్ హాల్ నందు హరే కృష్ణ నేత్రాలయ మరియు వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఛైర్మన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ సంబరాలు ప్రకాశం మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీనాథ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హరేకృష్ణ నేత్రాలయ అధినేత డాక్టర్ సిద్ధార్థ రెడ్డి,ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ విచ్చేశారు.ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రకాశం మున్సిపల్ పార్క్‌వాకర్స్ అసోసియేషన్‌లోని అధ్యక్ష,కార్యవర్గ సభ్యులందరికీ శాలువా కప్పి మెమెంటోలు, బహుమతులను అందజేశారు. హరే కృష్ణ నేత్రాలయ అధినేత డాక్టర్ సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో కర్నూలు, మదనపల్లి ప్రాంతాల్లో కంటి వైద్యశాలలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ధార్మిక నగరమైన తిరుపతి నందు హరే కృష్ణ నేత్రాలయ హాస్పిటల్లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సరళమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యం అని తెలియజేశారు.అంతేకాక వాకర్స్ అసోసియేషన్‌లోని సభ్యులకు రాయితీలను అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రదేశమంతటా మరిన్ని నేత్రాలయాలను ప్రారంభించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.తరువాత వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఛైర్మన్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వాకర్ అసోసియేషన్ అంటే కేవలం వాకర్స్ యొక్క ఆరోగ్య పరిరక్షణకు, పార్కుల అభివృద్ధి కొరకు వాకర్స్‌కు దోహద పడేందుకు కృషి చేయాలని తెలిపారు.కేవలం వాకర్స్‌కు ఆరోగ్యం అవగాహన సదస్సులను, రక్తదాన శిబిరాలన, పేద వృద్ధ ఆశ్రమాలకు చేయూతనందించేందుకు వాకర్స్ అసోసియేషన్లు నడుం బిగించాలని తెలిపారు.ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం అతి తక్కువ సమయంలోనే ఎక్కువ సేవలు అందించిన ఘనత దక్కుతుందని తెలిపారు.తరువాత ప్రకాశం మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్ అద్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్క వాకర్స్ సభ్యులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోహరే కృష్ణ నేత్రాలయ మేనేజర్ సౌకత్ అలీ,వెంకట్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీనాథ్, గౌరవాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి గురునాథం, ఉపాధ్యక్షులు దాసు, భక్తవత్సలం, జగన్నాథం,ఆర్గనైజింగ్ సెక్రటరీస్ సోనీ వెంకటేశ్వర్లు, వెంకటరమణశెట్టి, దేవ ప్రసాద్,మధు,కేశవులు, బలరాంరెడ్డి, రాజేశ్వరి, గంగాధర్ నాయుడు వెంకటేశ్వర్లు, మునిరత్నం పాల్గొన్నారు.

## విద్యార్థులు కళలో ప్రావీణ్యం సాధించాలి

### ఎన్ఎస్ఈయూలో ప్రారంభమైన నేషనల్ కల్చరల్ యూత్ ఫెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సంస్కృత విద్యార్థులు సంగీత, నాట్య, సాహిత్య శాస్త్రాల




లోనూ ప్రావీణ్యం సాధించాలనే లక్ష్యంతో నేషనల్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ కల్చరల్ యూత్ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో వేమ భూపాల కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీవరకు జరగనున్న యూత్ ఫెస్టు ఆదివారం వర్సిటీలో ఆయన మృదంగం విద్వాంసులు పెరవలి జయభాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సంస్కృత శాస్త్రాలలో నాట్యశాస్త్రాది గ్రంథాల్లో వర్ణించిన సాంస్కృతిక, సంగీత, నాట్య వైభవాలను తెలుసుకునే అవకాశం కలుగుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ సంగీత శాస్త్రాలను సాంప్రదాయక పద్ధతిలో అధ్యయనం చేయాలని సూచించారు. సంస్కృత విద్యతో పాటు కళా రంగం వైపు విద్యార్థలను ప్రొత్సహించేందుకు జాతీయ స్థాయిలో తొలిసారి వర్సిటీలో కల్చరల్ యూత్ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం యూత్ ఫెస్టు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లీనా చంద్ర, డాక్టర్ దర్మదాసన్, డాక్టర్ ప్రభాకర్ రవిదాస్, ప్రొఫెసర్ దక్షిణ మూర్తి శర్మ, డాక్టర్ ఆదర్శ, డీన్ రజనికాంత్ శుక్లా, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, ప్రొఫెసర్ రంగనాథన్, ప్రొఫెసర్ నారాయణ, పలు కళాశాల నుంచి విచ్చేసిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా సహాయంతో కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

### నగదు, పందెం కోళ్లు స్వాధీనం



**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె మల్లేష్ యాదవ్ ఆదేశాల మేరకు, శాంతీపురం మండలం చిన్న కర్లగట్టు చీమనపల్లి గ్రామాల మధ్యనున్న లక్ష్మయ్య చింతచెట్లు తోపులో రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ.నరేష్ మరియు సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరా ఉపయోగించి ఆదివారం దాడి నిర్వహించడం జరిగింది.దాడి సమయంలో కొంతమంది వ్యక్తులు పబ్లిక్ ప్రదేశంలో కోడి పందెములు నిర్వహిస్తూ నగదుతో జూదం ఆడుతున్నట్లు గుర్తించబడింది. పోలీసులను గమనించిన వారు పారిపోవడానికి ప్రయత్నించగా,పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి కుప్పం మండలం, కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మొత్తం 17 మంది కోడి పందెం రాయుళ్లను పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది.వారి వద్ద నుండి రూ.44,220 నగదు మరియు మూడు పందెం కోళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ మాట్లాడుతూ ప్రజలు జూదం, కోడి పందెములు వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండవలసిందిగా, అలాగే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఏవైనా సమాచారం తెలిసినచో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ను సన్మానించిన రాజేష్



**నాయుడుపేట,మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ముద్దాడ రవిచంద్రను నాయుడుపేట టిడిపి నేత,ఎస్ జె.జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఘనంగా సన్మానించారు. ఆదివారం పోట్లపూడి రాజేష్ తిరుపతిలోని అతిథి గృహంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ను మర్యాదపూర్వకంగా కలిశారు. టిటిడి ఈఓ రవిచంద్ర కు రాజేష్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు



**యాదమరి, మేజర్‌న్యూస్:** స్కూల్‌కి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై ఈశ్వర్ వివరాలు మేరకు మండల పరిధి మాధిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ బాలిక ఈనెల 6వ తేదీన పాఠశాలకు అని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లింది .అయితే సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పాఠశాలలో, తెలిసిన వారి దగ్గర విచారించారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలిక స్థానిక పోలీసులకు పిర్యాదు చేసింది. తల్లి పిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన బాలిక ఆచూకీ తెలిసిన వారు 9449900684 నెంబర్ కు తెలియజేయాలని ఎస్సై తెలిపారు.

## తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్, అలహాబాద్ హైకోర్టు ఫార్మర్ జడ్జ్ దిలీప్ బోస్లే, రాష్ట్ర మంత్రి జనార్దన్ రెడ్డి ,రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మాధవ్ ,ఏపీ ప్రభుత్వ సలహాదారులు ఆర్పి ఠాగూర్ ,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, సినీనటి నిధి అగర్వాల్‌లు వేరువేరుగా తదితరులు ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయంలో రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.







## నిత్యజీవితంలో పుస్తక పఠనం భాగం కావాలి : వీసీ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** పుస్తకం మన నేస్తమని, మానవ నిత్యజీవితంలో పుస్తక పఠనం ఒక భాగం కావాలని, పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి అన్నారు. భారతీయ విద్యా భవన్ తిరుపతి కేంద్రం ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ క్రీడా మైదానం వేదికగా 8 రోజులు పాటు కొనసాగిన 18వ పుస్తక ప్రదర్శన ఘనంగా ముగిసింది. ఆదివారం ముగింపు కార్యక్రమానికి విసి జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై పుస్తక పఠనం వల్ల మానసిక వికాసం కలగగలదని, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చు అని, పుస్తక పఠనం ఆవశ్యకతను తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ముంబై భారతీయ విద్య భవన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ మాట్లాడుతూ పుస్తక పటం అలవర్చుకోవాలని, మానవీయ విలువలను పెంపొందించుకోవడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలియజేశారు. మరో విశిష్ట అతిథి కార్పొరేషన్ కమిషనర్ నారపరెడ్డి మౌర్య మాట్లాడుతూ పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించుకొని జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. గౌరవ అతిధిగావిచ్చేసిన భీమవరం భారతీయ విద్యాభవన్ చైర్మన్ యు కె విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని, మానవ జీవితంలో ప్రతి ఒక్కరు పుస్తకం పట్టణానికి కొంత సమయం కేటాయించాలని కోరారు. అనంతరం విద్యా భవన్ నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతులు ప్రధానం చేశారు. తర్వాత అతిధులను పుస్తక ప్రదర్శన కన్వీనర్, భారతీయ విద్యా భవన్ సంచాలకులు, కోశాధికారి డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు, తిరుపతి ఐఐటి డైరెక్టర్ ఆచార్య కె.ఎన్. సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, సాహిత్యాభిలాషులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

### డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

### జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్.,ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు రాత్రి గ్రామాల్లో, గ్రామసభలు వాహనాల తనిఖీలను చేపట్టి పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సైబర్ నేరాలు సైబర్ మోసాలు నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించే అవసరం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమలు చేపట్టారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా "డ్రంక్ అండ్ డ్రైవ్" ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.



